సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




శనివారం 16, నవంబర్ 2024 8 పేజీలు

## కార్తీక మాస దివ్వకాంతులను వెలిగిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి



# పోరాటాల గడ్డపై... కమ్యూనిస్టు వేగు చుక్క





**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) -** పోరాడితే పోయేదేముంది... బానిస సంకెళ్ళు తప్ప అనే నినాదాన్ని నమ్ముకున్న కమ్యూనిస్టు యోధుల వారసురాలు ఆమె. పదవుల వ్యామోహం కాదు.. ఆమెకు కుదరదు అలా అని అనుకుందామనుకుంటే ప్రశ్నించడం... పోరాడటం ఆమె ఆపాదు. కమ్యూనిస్టు భావాలను వంటపుచ్చుకుని విద్యార్థి దశ నుండే ప్రజల పడే కష్టాలను కళ్ళరా చూసి ఆ కష్టాలను తీర్చే వారితోన ఆమె ప్రశ్నించడం మానదు. అవసరమైతే పోరాటాలే శరణ్యమంటుంది. కమ్యూనిస్టు సిద్ధాంతాలను వదులుకోలేక పదవులు శాశ్వతం కాదని ప్రజా సంక్షేమమే శాశ్వతమని తలచి కలిసికట్టుగా పోరాడదాం రండి... కమ్యూనిస్టు యోదులతో కొత్తగూడెం ప్రాంత ప్రజల సంక్షేమం కోసం నినదించింది ఆమె. ప్రశ్నించే గొంతు మూగపోగూడదని పురుషులతో పాటు సమానంగా కమ్యూనిస్టు పోరాటాల ప్రతిమను తెలిపి ప్రజల్లో సరికొత్త చైతన్యం తీసుకువచ్చిన వేగుచుక్క ఆమె ఎవరో కాదూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ 33వ వార్డు నివాసి కమ్యూనిస్టు వారసురాలు చల్లా శకుంతలపై సూర్య మేజర్ న్యూస్ అందిస్తున్న ప్రత్యేక కథనం.



- గర్జించే గళం తగ్గని ప్రజాబలం
- జనం కోసం జైలుకు వెళ్లిన జీవితం
- ప్రశ్నించడం, పోరాడటం ఆమె నైజం
- కొత్తగూడెం ఆడబిడ్డ చల్లా శకుంతల

4లో

## ఘోర రోడ్డు ప్రమాదం

### కారు - బైక్ ఢీ ఒకరు మృతి



**సత్తుపల్లి మేజర్ సూర్యా న్యూస్ :** స్థానిక ఎన్టీఆర్ కాలనీ వద్ద శుక్రవారం నాడు రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. సత్తుపల్లి నుంచి విజయవాడ వెళ్తున్న కారు అదుపు తప్పి రేజర్ల నుంచి సత్తుపల్లి వైపు వస్తున్న బైకును వేగంగా ఢీ కొట్టడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. ప్రమాదంలో రాజా తీవ్ర గాయాలు కాగా సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు అనంతరం మరిగిన వైద్యం కోసం విజయవాడ తరలించి చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందాడు ఇతనికి ఒక భార్య ఉంది.క్షతగాత్రులు సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామానికి చెందిన వారుగా పోలీసులు గుర్తించారు.

- భద్రాచలం ఐటిడిఏ ద్వారా గిరిజన యువతి, యువకులకు ప్రత్యేక శిక్షణ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్..

## గిరిజన యువతి యువకులకు ఉపాధి అవకాశం



**భద్రాచలం, సూర్య( మేజర్ న్యూస్)-** భద్రాచలం ఐటీడీఏ ద్వారా గిరిజన యువతి యువకులకు శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని జిల్లా కలెక్టర్ జి తేజ్ వి పాటిల్ అన్నారు.తక్కువ పెట్టుబడి తో అందమైన గృహాలు నిర్మాణం చేసుకొని జీవించడానికి గ్రామాలలో లభించే వనరులతో మన్నికైన ఇటుకలు తయారు చేసుకోవడానికి గిరిజన యువతి యువకులకు ప్రత్యేక శిక్షణలు అందించడం జరుగుతుందని కలెక్టర్ జి తేశ్ వి పాటిల్ ,శాసనసభ్యులకు తయారుచేసిన ఇటుకలను చూపించారు.

2లో

## ఓం నమశ్శివాయ... హర హర మహాదేవ... శంభో శంకర...

### భక్తులతో పోటెత్తిన దేవాలయాలు





**వైరాసూర్యమేజర్ న్యూస్ :** వైరాలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులు శివాలయాల్లో కిటకిటలాడారు వైరా పట్టణం మరియు మండలంలోని అన్ని శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు వైరాలోని పూర్వ పాత శివాలయం శ్రీ కోదండ రామస్వామి దేవాలయం శ్రీ హరిహరసుత అయ్యప్ప క్షేత్రం స్థానాల లక్ష్మీపురం శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం సాయి నగర్ లో ఉన్న శ్రీ శిరిడి సాయి మందిరం శివ సాయి శక్తి పీఠం పల్లిపాడు శివాలయంలో భక్తులు తెల్లవారుజామున నాలుగు గంటల సమయం నుండే ఆలయాల్లో బారులు తీరారు పుణ్య స్థానాలు ఆచరించి భక్తులు స్వామివారికి అభిషేకాలు తేనే ఆవుపాలు విభూది పళ్ళరసాలు కొబ్బరి నీళ్లు పువ్వులు తదితర ద్రవ్యాలతో వైభవపేతంగా అభిషేకాలు నిర్వహించారు.

2లో

## మానవత్వం చాటుకున్న సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్




**మణుగూరు రూరల్, సూర్య (మేజర్‌న్యూస్)** - పినపాక మండలం గొట్టెల్ల గ్రామం వద్ద గుర్తు తెలియని వ్యక్తి ద్విచక్ర వాహనం (టిఎస్ 25 ఎ 0726) పైనుంచి అదుపుతప్పి కిందపడడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి.. అటుగా వస్తూ చూసిన వెంటనే స్పందించి సమాచారం అందించి దగ్గరుండి 108 వాహనం ఎక్కించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన కాంగ్రెస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, తదితరులు..పాల్గొన్నారు.

## సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు ఆధ్వర్యంలో మంత్రి తుమ్మల పుట్టినరోజు వేడుకలు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** – సీతారామ ప్రాజెక్టు ద్వారా పంటలకు సాగునీరు అందించిన అపర భగీరథుడు, పామ్ ఆయిల్ పంట సాగుకు చేయూతనిచ్చి రైతుల కుటుంబాలలో ఆనందోత్సవాలు వెల్లు విరిసేలా కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత, పట్టు పరిశ్రమల శాఖామాత్యులు, తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలను మండల పరిధిలోని నాచారం గ్రామంలో కోపరేటివ్ సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులతో పాటు ఎల్లిన రాఘవరావు భారీ కేకును కట్ చేసి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకు ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు అభివృద్ధి ప్రదాత మంత్రి తుమ్మల నిత్యం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కేవీ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ వేపకుంట్ల వెంకమ్మ, కాంగ్రెస్ నాయకులు ఎర్ర గొర్ల రాదయ్య, ఎల్లిన మురళి,బాబు, చీకటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి తుమ్మల పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న దిశా సభ్యురాలు ఏసుమణి



**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్)** - అభివృద్ధి ప్రదాత.. మారుమూల గిరిజన గ్రామాలకు సైతం రహదారులు, త్రాగునీరు, సాగునీరు, సౌకర్యం విద్యా, ఆరోగ్య, వ్యవసాయ, సదుపాయాలను కల్పించిన ప్రజా బాంధవుడు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు గండుగులపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ క్యాంపు కార్యాలయం నందు రంగ రంగా వైభవంగా శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా దిశ కమిటీ సభ్యురాలు, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సొంగా యేసుమణి పాల్గొని మంత్రివర్యులు తుమ్మలకు ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే జారేకు కేకును తినిపించి మంత్రి తుమ్మల పుట్టినరోజు వేడుకలలో భాగస్వామ్యం వహించారు..



## ఓం నమశ్శివాయ.. హర హర మహాదేవ.. శంభో శంకర

మొదటి పేజీ తరువాయి

దీంతో ఆలయాలన్నీ ఓం నమశ్శివాయ హర హర మహాదేవ శంభో శంకర నామస్మరణతో దేవాలయాలు మారు మ్రోగాయి. కార్తీక పౌర్ణమి రోజున నూనె దీపాలు వెలిగించే సాంప్రదాయం ఉండటంతో మట్టి ప్రమిదలు పాటు నూలు వత్తులు నూనెలు, ఉసిరికాయలు అరటి బూదేలు పూజా ద్రవ్యాలతో దీపాలు వెలిగించారు ఆలయాల్లో భక్తుల రాక కోసం సకల ఏర్పాట్లు చేశారు పూర్వ పాత శివాలయంలో వందల సంఖ్యలో భక్తులు దర్శించుకుంటారని కనుక రద్దీ తొక్కి ఇస్లాట జరగకుండా ప్రత్యేక క్యూ లైన్ ఏర్పాటు చేశారు శ్రీ కేతముక్కల సురేష్ శర్మ ఆశిష్ పాండే ఆధ్వర్యంలో అభిషేకాలు ఘనంగా నిర్వహించారు కార్తీక పౌర్ణమి తెల్లవారుజామునే స్ధానాల ఆచరించి దీపాలు వెలిగించారు శివాలయాల్లో ఈ పౌర్ణమి రోజున ఏకాదశి రుద్రాభిషేకం వైభవపేతంగా జరిగింది మహన్యాస పూర్వక రుద్రాభిషేకం ఏకాదశి రుద్రాభిషేకాలు చేయించినట్లయితే కోటి జన్మల పుణ్యఫలం ప్రాప్తిస్తుందని భక్తుల విశ్వాసం .రుద్రాభిషేకం శివుడికి ఎంతో ఇష్టం కనుక 11 సార్లు రుద్ర చమకం శివనామస్మరణతో అభిషేకం నిర్వహించారు కార్తీక పౌర్ణమి రోజున వెలిగించే దీపాలకు ప్రత్యేకత ఉంటుంది భక్తులు పూర్వ శివాలయంలో పెద్ద సంఖ్యలో పాల్గొని 365 ఒత్తులతో పెద్ద దీపాన్ని వెలిగించారు ఏడాదిలో ప్రతిరోజు దీపాన్ని వెలిగించినంత పుణ్యం లభిస్తుందని నమ్మకంతో భక్తులు ఈ సంఖ్యను పాటిస్తారు కార్తీక పౌర్ణమి రోజున శివాలయాలు అధికంగా సందర్శిస్తారు. వైష్ణవ సంబంధ ఆలయాలను కూడా కూడా భక్తులు దర్శించారు కార్తీక పౌర్ణమి నాడు అత్యధికంగా శివుని పూజించే సంప్రదాయం ఉన్న విష్ణ ఆలయాలకు కూడా సందడిగా ఉంటాయి మహా ప్రళయం నుంచి నుంచి లోకాన్ని కాపాడేందుకు మహావిష్ణువు మత్స్య అవతారం ఎత్తింది ఈ రోజునే అని భక్తులు భావిస్తారు కనుక విష్ణువుని ఆరాధిస్తారు కార్తీక పౌర్ణమి రోజున దివ్య ముహూర్తంగా భావించి పాటిస్తారు అనంతరం ఆలయాల్లో భక్తులు శివుని సందర్శించుకుని ధూప దీప నైవేద్యాలు అందించి తీర్ధ ప్రసాదములు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు

## గిరిజన యువతి యువకులకు ఉపాధి అవకాశం




శుక్రవారం వైటీసీలో మట్టితో తయారుచేసిన ఇటుకలను ఆయన వాటి తయారీ విధానము ఇటికలు తయారీకి కావలసిన ముడి సరుకుల గురించి ఆయన వారికి వివరించారు. సహజంగా గ్రామాలలో దొరికే మట్టి పంట చేల గట్లలో దొరికే రాళ్లతో కావలసిన సైజులో ఇటుకలు తయారు చేసుకొని ఇంటి నిర్మాణం చేపట్టుకోవచ్చని ఆయన అన్నారు. ఇటికల తయారీకి ఏడు శాతం మట్టి, రెండు శాతం సున్నం, ఒక శాతం సిమెంటు కలిపి తయారుచేసి 20 రోజులు పాటు ఆరబెట్టి వాటితో ఇంటి నిర్మాణాలు చేపడితే పది సంవత్సరాల పాటు ఇల్లులు చెక్కుచెదరవని ఆయన అన్నారు. ప్రస్తుతం 80 మందికి వీటి శిక్షణ అందించడం జరిగిందని ప్రతి గ్రామములో మట్టితో తయారు చేసే ఇటికలకు సంబంధించిన యంత్రాలు సరఫరా చేస్తామని దాని ద్వారా ఆదివాసి గిరిజనులు తప్పనిసరిగా మట్టితోనే నిర్మాణం చేసుకొని డబ్బుని పొదుపు చేసుకునేలా యువతకు ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నామని, వీటికి సంబంధించిన యంత్ర సామాగ్రి సబ్సిడీ రూపంలో గిరిజన యువతి యువకులకు అందించడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన శాసనసభ్యులకు సూచించారు. అందుకు శాసనసభ్యులు త్వరలో కట్టబోయే ఇందిరమ్మ ఇండ్లకు తప్పనిసరిగా ఇటువంటి ఇటుకలు వాడడానికి మా వంతు సహకారం అందిస్తామని, నిరుద్యోగులైన గిరిజన యువతి యువకులు తప్పనిసరిగా చిన్న తరహా పరిశ్రమల ఇటుకల తయారీని ఏర్పాటు చేసుకోని ఆర్థికంగా అభివృద్ధి చెందడమే కాక పదిమందికి ఉపాధి కల్పించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విద్యాచందన, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏవో రాంబాబు, డి ఈ హరీష్, భద్రాచలం తాసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద ముస్లింలకు ఇ.డబ్ల్యూ.ఎస్ సర్టిఫికెట్లు ఇవ్వాలి

### ఖాజా గౌస్ మోయునుద్దీన్.

### ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రం అందజేత



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)**– రాష్ట్రంలో ఉన్న అర్హత కలిగిన నిరుపేద ముస్లింలకు (ఇ.డబ్ల్యు. ఎస్ ) ఎకనామికల్లి వీకర్ సెక్షన్స్ ధ్రువ పత్రాలు ఇవ్వాలని కామ్ గార్, కరం చారి,కాంగ్రెస్ (కేకేసి) రాష్ట్ర వైస్ చైర్మన్ ఖాజా గౌస్ మొహినుద్దీన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కొరారు. ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసిన ముస్లిం పెద్దలు ఖాజా గౌస్ మొహనుద్దీన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసి ముస్లిం విద్యార్థుల సమస్యలను వివరించారు. ముస్లింనిరుపేద విద్యార్థులకు బీసీ–ఇ ధ్రువ పత్రములు ఇచ్చేవారని ఈ ధ్రువ పత్రములు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఉపయోగపడేవని ఐఐటి, జేఈ,సెంటర్ గవర్నమెంట్ ఉద్యోగాలకు పై చదువులకు పనికిరాకుండా పోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఉన్నప్పుడు తాసిల్దార్లకు తన ఉత్తర్వుల ద్వారా నిరుపేద ముస్లిం విద్యార్థులకు (ఇ.డబ్ల్యూ.ఎస్) ఎకనామి కల్లి వీకర్ సెక్షన్ అని ధ్రువ పత్రములు ఇచ్చేవారిని దీంతో ముస్లిం విద్యార్థులు పై చదువులకు,ఉద్యోగాల నిమిత్తం సెంటర్ పరీక్షలకు దరఖాస్తు చేసుకునే వాళ్ళని ఈడబ్ల్యూఎస్ ధ్రువపత్రంల ద్వారా 10 శాతం రిజర్వేషన్ ఉండేదని ఆయన ఎమ్మెల్యేకు వివరించారు. ఇల్లందు ఎమ్మార్వో కోటా రవికుమార్ నిరుపేద ముస్లిం విద్యార్థులకు ఇ డబ్ల్యు ఎస్ సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న పటాన్లకు సయ్యదలకు సంవత్సరానికి 8 లక్షల ఇన్కమ్ కలిగి ఉన్న వారికి రాష్ట్రంలో ఈ డబ్ల్యూ ఎస్ ధ్రువ పత్రములు స్థానిక ఎమ్మార్వోలు జారీ చేస్తున్నారని, మహమ్మద్, షేక్ కులముల వారికి ఈ.డబ్ల్యూ. ఎస్. ధ్రువ పత్రములు ఇవ్వడం లేదని దీంతో కేంద్ర ప్రభుత్వంలో ఉన్న అవకాశాలను పొందలేకపోతున్నారని, ఉద్యోగాలకు చదువులకు బిసి ఇ దృవపత్రం ఉన్నవారు వెళ్లలేకపో తున్నారని, పటాన్, సయ్యద్ కులం ల వారికి ఈ డబ్ల్యూ ఎస్ ధ్రువ పత్రములు ఇచ్చిన విధంగానే మహమ్మద్, షేక్, కులముల విద్యార్థులకు సైతం ఇ.డబ్ల్యూ.ఎస్ ధ్రువ పత్రములు మంజూరు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వ మంత్రులకు ముస్లిం విద్యార్థుల సమస్యలను వివరించి కలెక్టర్‌తో మాట్లాడి నిరుపేద ముస్లిం విద్యార్థులకు (ఇ.డబ్ల్యూ.ఎస్) ఎకనామికల్లీ వీకర్ సెక్షన్స్ ధ్రువపత్రంలు మంజూరు చేసే విధంగా కృషి చేయాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యను ముస్లిం పెద్దలు కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఇల్లందు టౌన్ ప్రెసిడెంట్ మహమ్మద్ అక్తర్,పట్టణ సీనియర్ నాయకులు ఎండి.నయీమ్ పాషా, నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మంత్రి తుమ్మల పుట్టినరోజు వేడుకలు






భారీకే కట్ చేసిన ఎమ్మెల్యే జారే..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** ఖమ్మం ఉమ్మడి జిల్లా అభివృద్ధి ప్రదాత, రైతు బాంధవుడు, అపర భగీరథుడు, పామ్ ఆయిల్ రైతుల పాలిట దిక్సూచి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, చేనేత, పట్టు పరిశ్రమల శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు గండుగులపల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద శుక్రవారం స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల చిత్రముతో ఉన్న భారీ కేకును కట్ చేసి ఆయనకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. పండుగ వాతావరణం లో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తుమ్మల అభిమానులు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ అయిన మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆయన ప్రతి అడుగులో అభివృద్ధిని చూపిస్తూ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా ముద్ర వేసుకున్న ప్రజా నాయకుడన్నారు ఈ కార్యక్రమంలో కోపరేటివ్ సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ కేవీ సత్యనారాయణ, మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, సీనియర్ నాయకులు రావు గంగాధరరావు, చిన్నశెట్టి యుగంధర్, మన్నెం అప్పారావు, కోటగిరి సత్యంబాబు, ఎర్ర గొర్ల రాధాకృష్ణ, కక్కిరాల రమేష్,పగడాల రాంబాబు, ఎర్రా వసంతరావు, దొడ్డా భాస్కరరావు, యువజన నాయకుడు కాసాని నాగప్రసాద్,జిల్లా దిశా కమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ మార్పు మీడియా కే సాధ్యం



ఆత్మీయ సమ్మేళనంలో ఏరియా జీఎం జాన్ ఆనంద్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** తొలుత సింగరేణి సంస్థలో ఉద్యోగిగా చేరిన తాను తన ప్రస్థానాన్ని ఇల్లందులోనే ప్రారంభించానని, చివరిదశలో కూడా ఇల్లందులోనే పదవి విరమణ చేయడం చాలా సంతోషంగా ఉందని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వైసిఓఏ క్లబ్లో జరిగిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో జీఎం మాట్లాడారు. సమాజ మార్పులో మీడియా రంగం ఎంతో కీలకమని, ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా మీడియా తన పాత్రను పోషిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. ప్రభుత్వ సంస్థలతో పాటు ఇతర రంగాల్లో జరిగే మంచి చెడులను మీడియా వెలికి తీసి ప్రజలకు తెలియజేయడం జరుగుతుందన్నారు. తాను 41 ఏళ్ల క్రితం సింగరేణి ఉద్యోగ ప్రస్థానాన్ని ఇల్లందులోనే ప్రారంభించడం జరిగిందని, పదవి విరమణ సైతం ఇల్లందులోనే చేయడం సంతోషకరమన్నారు. 17 నెలల క్రితం ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించాలని, సంస్థ ఉత్పత్తి ఉత్పాదకతలతో పాటు కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. తాను జీఎం గా ఇల్లందుకు ఉపయోగపడే కార్యక్రమాలు చేశానని అందులో భాగంగా జెకె సింగరేణి స్కూల్ గ్రౌండ్, 24 ఏరియా రన్స్ అండ్ గోల్డ్ స్టేడియంలో వాకింగ్ ట్రాక్ తో పాటు, జెకె గ్రౌండ్లో లైటింగ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొఆన్నారు. అదేవిధంగా 24 ఏరియా కమ్యూనిటీ హాల్, వైసిఓఏ క్లబ్, టేకులపల్లి సిఆర్ క్లబ్ లను ఆధునికరించడం జరిగిందని తెలిపారు. ఇల్లందు ఏరియా పేరు చిరస్థాయిగా నిలిచిపోయేందుకు కరెంట్ ఆఫీస్ డివైడర్ మధ్యలో సింగరేణి ప్రతిమలను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించి అన్ని ఏరియాల కంటే ఇల్లందు ఏరియా అగ్రభాగాన నిలవడం సంతోషకరమన్నారు. జెకె కాలనీ కార్మిక వాడల్లో మంచినీటి సమస్య లేకుండా ఉండేందుకు 1.5 కిలోమీటర్ల మేర పైప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని, త్వరలోనే నీటి సమస్య ఉండదని స్పష్టం చేశారు. అనంతరం ఈనెల 30న పదవి విరమణ చేనున్న ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ను ఇల్లందు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు శివప్రసాద్, డీజీఎం పర్సనల్ జీవి మోహన్ రావు, ప్రాజెక్ట్ ఆఫీసర్స్ కృష్ణ మోహన్, గోవింద రావు, పర్సనల్ అధికారులు సాయి స్వరూప్, గొల్ల సుధాకర్, గుర్తింపు సంఘ బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ప్రాతినిధ్య సంఘ బ్రాంచ్ కార్యదర్శి భూక్య నాగేశ్వరరావు, అధికారులు నాగరాజు నాయక్, మహేష్, నాగేశ్వరరావు ప్రెస్ క్లబ్ బాధ్యులు ఎస్. ప్రసాద్, బి. నరేష్ కుమార్, దస్రు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేవాలయాల్లో కార్తీక పౌర్ణమి వేడుకలు..







శివాలయాలకు పోటెత్తిన భక్తులు

శివ కేశవుల సమక్షంలో గంగా హారతి..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలో ప్రముఖశైవక్షేత్రం శ్రీ భ్రమరాంబా సమేత మల్లిఖార్జున స్వామి ఆలయంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని కొత్తగూడెం డివిజనల్ దేవాదాయ ధర్మాదాయ ఇన్స్పెక్టర్ బెల్ సింగ్ పర్యవేక్షణలో వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. భక్తులు వేకువ జాము నుంచే పోటెత్తారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారి దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు జరిపించుకొని, కార్తీక దీపాలను ఆలయ ప్రాంగణంలో వెలిగించి, పిల్లలకు చెవులు కుట్టుటం, పుట్టలో పాలు పోయటం లాంటి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆలయంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో చండీ హెూమాన్ని జ్వాలా తోరణం, దీపోత్సవం ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో ఉన్న శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామిని మల్లికార్జున స్వామిని శివాలయ ప్రాంగణంలో ఉన్న కోనేరు వద్ద ప్రత్యేక పూజలు చేసి వారి సమక్షంలో గంగా హారతి ఏర్పాటు చేశారు. శివ కేశవలను ఒకే వేదికపై దర్శించుకోవడానికి భక్తులు పోటెత్తారు. పౌర్ణమి సందర్భంగా స్వామివారిని ఆలయ పునర్నిర్మాణ ధర్మకర్త మారగాని శ్రీనివాసరావు, జిల్లా ఆడిట్ అధికారి గొర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, బాలాజీ ఆలయ మాజీ పాలకమండలి చైర్మన్ వనమా గాంధీ, మండల యువజన నాయకులు వేముల నరేష్ బాబు దర్శించుకొని అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ మేనేజర్ పాకల వెంకటరమణ ఆదేశానుసారం ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాటు చేశారు.

# ఇల్లందు మెయిన్ రోడ్డు దిగితే నరకమే





నాసిరకం మట్టి పోసి బిల్లు డ్రా చేసుకున్న కాంట్రాక్టర్

అధికారుల మొద్దు నిద్రతో వాహన చోదకుల పాట్లు

మెయిన్ రోడ్డు పై నిత్యం ప్రమాదాలే

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు మెయిన్ రోడ్డుకు ఇరుప్రక్కల నాసిరకం మట్టి పోసి కాంట్రాక్టర్ బిల్లు డ్రా చేసుకోవడంతో వాహన చోదకులు రోడ్డు దిగాలంటే ప్రాణాలను అల చేతిలో పెట్టుకోవాల్సిందే. స్థానిక జగదంబ సెంటర్ నుండి కరెంట్ ఆఫీస్ వరకు రోడ్డుకు ఇరువైపులా నాసిరకం మట్టి పోసి చేతులు దుమ్ముకున్నాడు ఓ కాంట్రాక్టర్. తద్వారా రోడ్డు దిగాలంటే వాహన చోదకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కాలంలో గవర్నమెంట్ హాస్పిటల్ జగదాంబ సెంటర్ లలో అనేక రోడ్డు ప్రమాదాలు కూడా సంభవించాయి. దీనంతటికీ కారణం రోడ్డు సైడ్ ల వెంబడి మట్టి లేకపోవడమేనని ప్రజలు విమర్శిస్తున్నారు. డీఎస్పీ కార్యాలయం నుండి జగదంబ సెంటర్ వరకు ఇటీవల రోడ్డు, సైడు కాల్వకు మధ్యన సిమెంట్ రోడ్డు వేయడంతో పట్టణంలో కాస్త ఈ సమస్య తగ్గింది. అయితే జగదంబ సెంటర్ నుండి కరెంట్ ఆఫీస్ వరకు రోడ్డుకిరువైపులా మట్టి మొత్తం కొట్టుకపోవడంతో వాహనదారులు రోడ్డు దిగలేకపోతున్నారు. ముఖ్యంగా గవర్నమెంట్ హాస్పిటల్ ఎదుట ఈ సమస్య ఎక్కువగా ఉంది కాబట్టి ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సదరు కాంట్రాక్టర్ చే మళ్ళీ నాణ్యమైన మట్టి పోయించి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా తుమ్మల జన్మదిన వేడుకలు

ఆలయాల్లో ప్రత్యేక పూజలు.. అభిమానుల సంబరాలు..





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మండల యువజన నాయకుడు వేముల నరేష్ బాబు తో కలిసి మండల కేంద్రంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం– శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయాల్లో తుమ్మల జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు. అనంతరం ప్రధాన సెంటర్లో కేక్ కట్ చేసి టపాసులు పేల్చి మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతూ, ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉండే ప్రజా నాయకుడు తుమ్మల నాగేశ్వరరావు అని, ఆయన ఏ శాఖలో పనిచేసిన ఆ శాఖ వన్నితచే విధంగా అంకితభావంతో పనిచేస్తూ అభివృద్ధికి కేరాఫ్ గా నిలుస్తారన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుని వేడుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ మైనార్టీ నాయకులు షేక్ అహ్మద్, నియోజకవర్గం మైనార్టీ నాయకులు గఫార్, నియోజకవర్గ యువజన నాయకుడు భూక్యా చెన్నయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాదాల వెంకన్న, సేవాదళ్ మండల అధ్యక్షులు ఇమ్రాన్, ఖాదర్ బాబా, కాంగ్రెస్ నాయకులు వనమా శ్రీను కల్లోజు నరసింహ దారా ప్రదీప్ నందిగామ రమేష్ బోయినపల్లి అనీష్, రుంజా బుచ్చమ్మ, రాజీవ్ హమాలీ సంఘం, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులను సీఎం కించపరిచారు

### బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కే నరేష్

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** బాలల దినోత్సవం సందర్బంగా హైదరాబాద్ లోని ఎల్బి స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రైవేట్ ఉపధ్యాయులను కించపరిచే విధంగా మాట్లాడారని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కే నరేష్ అన్నారు. ప్రైవేట్ టీచర్స్ కు అనుభవం లేదనీ, ప్రభుత్వ ఉపాధ్యాయులతో పోల్చితే చదువు తక్కువ అని మాట్లాడటం చాలా బాధాకరమని, చాలీ చాలని జీతాలతో ఉద్యోగాలు చేస్తూ, కుటుంబాన్ని కాపాడుకుంటూ ఎన్ని ఇబ్బందులు వొచ్చినా దిగమింగుతూ విద్యార్థుల శ్రేయస్సు కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తున్న ప్రైవేట్ ఉపాధ్యాయులను కించపరిచే విధంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదనీ పేర్కొన్నారు. ప్రవేట్ ఉపాధ్యాయుల ఓట్లతో గెలిచిన ముఖ్యమంత్రి వాళ్ళ మనోభావాలను కించపరిచే విధంగా మాట్లాడటం సరైన పద్ధతి కాదనీ, తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ ఉపాధ్యాయులకు బహిరంగ క్షమాపణ చెప్పాలనీ, లేకపోతే రేవంత్ రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సిపిఐ పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభం

### పేదల పక్షాన పాలకులపై పోరాటాలు చేసిన ఘనత సిపిఐ ది

### జిల్లా కార్యవర్గ సభ్యులు నరేంద్ర కుమార్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** సిపిఐ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ శుక్రవారం మండల కేంద్రంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేంద్ర కుమార్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వ పాలకులపై ప్రజా పోరాటాల నిర్వహిస్తూ ఎర్రజెండా పేదల పక్షాన అండగా ఉంటుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పాలకులపై అనేక పోరాటాలు చేసిన ఘనత సిపిఐ పార్టీ దన్నారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి సందర్భంగా వంద సంవత్సరాల వేడుకలు ఘనంగా నిర్వహించాలని సిపిఐ పార్టీ నాయకులను కోరారు. సభ్యత్వాల నమోదును మండల పరిధిలోని గ్రామాల్లో గతం కంటే అధికంగా చేయించాలని నరేంద్ర కుమార్ సూచించారు. అనంతరం సభ్యత్వ నమోదు పుస్తకాలను మండల కార్యవర్గ సభ్యులకు అందచేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, సిపిఐ నాయకులు షేక్ చాంద్ పాషా, కంచర్ల రాఘవేంద్రరావు, దర్శనాల లక్ష్మీనారాయణ, గార్లపాటి శివకృష్ణ, భూక్య బద్రు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిర్స ముండా జయంతి వేడుకలు







**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని జానంపేట గ్రామపంచాయతీ పరిధిలోగల, రైతు వేదిక నందు శుక్రవారం బిర్సా ముండా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జానంపేట పంచాయతీ ప్రత్యేక అధికారి పినపాక తాసిల్దార్ అద్దంకి నరేష్ హాజరై ముందుగా రైతు వేదిక ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం పంచాయతీ అభివృద్ధిపై తీసిన ఫోటో ఎగ్జిబిషన్ తిలకించారు. బిర్సా ముండా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమానవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి పనుల రికార్డును పరిశీలించి, అభివృద్ధి పనికి అయినా ఖర్చులను గ్రామ సమక్షంలో చదివి వినిపించారు. పంచాయతీ అభివృద్ధికి తాను ఎప్పుడు తోడ్పడి ఉంటానని ప్రజలకు ఎటువంటి పనులు కావాలన్నా తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో గల సీనియర్ గిరిజన సిటిజన్స్ బట్టు ఆదయ్య , దుబ్బ ముసలయ్యలను బిర్సా ముండా జయంతి సందర్భంగా శాలవలతో సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పినపాక ఎంపీ ఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గిరిజన సమాజానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని, 19వ శతాబ్దపు చివరి రోజుల్లో బ్రిటిష్ కాలంలో జరిగిన మిలియనేరియన్ ఉద్యమానికి సారిధ్యం వహించాడని, 22 ఏళ్ళ వయసులోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించాడని తద్వారా స్వాతంత్రోద్యమ చరిత్రలో ప్రముఖ వ్యక్తిగా నిలిచిన ఆయన గౌరవార్థం భారత పార్లమెంటులో సెంట్రల్ హాల్లో అతని చిత్రపటం కూడా ఉంచారని తెలిపారు. బిర్స ముండా జయంతిని పురస్కరించుకొని గ్రామసభలో పాల్గొన్న గ్రామస్తుల చేత పరిసరాల పరిశుభ్రత గంజాయి మాదకద్రవ్యాల నిర్మూలన, స్వచ్ఛమైన గ్రామ సంకల్పానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ కాజా హుస్సేన్, ఆర్ ఐ ఏ రమేష్, పీసా గ్రామ కమిటీ సభ్యులు దుబ్బా గోవర్ధన్, పాపారావు, గ్రామస్తులు, ఆశ వర్కర్లు, అంగనవాడి టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పోరాటాల గడ్డపై... కమ్యూనిస్టు వేగు చుక్క

మొదటి పేజీ తరువాయి

### చల్లా శకుంతల ఎవరూ... ఆమె నలభై యేళ్ళ ప్రస్థానం ఏమిటంటే....

కొత్తగూడెం ప్రాంతానికి చెందిన చలిమల్ల లింగయ్య-రంగమ్మలకు 3వ సంతానమైన చల్లా శకుంతల రామచంద్ర ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసుకుని విద్యార్థి సంఘమైన ఎస్.ఎఫ్.ఐ బాట పట్టారు. ఆనాడు కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు చేసిన ఘనత ఆమెకే దక్కింది. తండ్రి లైబ్రేరియన్‌గా అదే కళాశాలలో పనిచేసేవారు. కొత్తగూడెం ప్రాంతానికి చెందిన చల్లా భాస్కర్‌కు 1990లో ప్రేమ వివాహం చేసుకుని కమ్యూనిస్టు సిద్ధాంతాలను నమ్ముకుని పోరాటాల గడ్డపై పురిటి బిడ్డ అయింది. విద్యార్థి దశలోనే నినదించిన నినాదంతో అనేక ఉద్యమాలను చేపట్టి విద్యార్థుల సమస్యలను పరిష్కారానికై పెద్దలను సైతం దిక్కరించింది. తప్పు చేసే వారికి శిక్ష పడేలా... సమస్యను పరిష్కరించేవారితో సాధించేలా ఆమె చేసిన ప్రతి పోరాటం కమ్యూనిస్టు నేతగా ఎంతో పేరు తెచ్చుకుంది. కమ్యూనిస్టు బాట పట్టి 25 యేళ్ళు గడుస్తున్నప్పటికి ప్రజా సంక్షేమమే ధ్యేయమంటూ పదవులతో పనిలేదంటూ ప్రజల మధ్యనే ఉంటూ నేనున్నానని భరోసానిస్తుంది. వార్డుల్లో ఏ సమస్య ఎదురైన శకుంతల అక్క అని వచ్చిన వారికి తాను బాధ్యతగా నిలబడి అనుకున్న పని ముగిసేంతవరకు ఎంత కష్టమైన శ్రమిస్తుంది. అందుకే విద్యార్థి దశలోనే పేరుగాంచిన మహిళ నాయకురాలిగా అంచెలంచెలుగా ఎదుగుతూ ఐద్యా జిల్లా జాయింట్ సెక్రటరీగా, శ్రామిక మహిళల జిల్లా కమిటికి పట్టణ కమిటి మెంబర్‌గా పనిచేసి ఎంతో ప్రజాధరణ పొంది ప్రారంభదశలోనే కౌన్సిలర్‌గా తొమ్మిదేళ్ళ పాటు తనదైన శైలిలో వార్డు అభివృద్దిలో చెరగని ముద్ర వేసుకున్నారు.











### చిరస్థాయిగా నిలిచిన చల్లా సేవకులు

ఆడపిల్ల కాదూ అగ్గిపిడుగని నిరూపించుకుంటునే ప్రజల కోసం ఆమెలో పుట్టిన ఆలోచనలన్ని సంక్షేమం కోసం వెచ్చించి తానున్న వార్డు కోసం చేపట్టిన అభివృద్ది కార్యక్రమాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిపాయి. గత కొన్నేళ్ళుగా గుంతలమయంగా మారిన కొత్తగూడెం పాత డిపో రోడ్డు రూపురేఖలు మార్చాలని కౌన్సిలర్‌గా ఆమె చేసిన నాలుగేళ్ళ పోరాటానికి ఫలితం దక్కింది. ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పెన్షనర్లు, రేషన్‌కార్డులు వార్డు ప్రజలకు కావాలంటూ పోరాట ప్రతిమ చూపి అధికారులను నిలదీసి పట్టుబట్టి 320 పెన్షనర్లు సాధించుకున్న ఘనత ఆమెకే దక్కింది. కొత్తగూడెం మున్సిపాలిటీలో పారిశుధ్యం మెరుగు పడేందుకు ఆనాడు అధికారులు శ్రీకారం చుడితే ఆ పనులు కార్యరూపం దాల్చేందుకు మున్సిపాలిటీలో రిక్షాబండి ఆమె హయాంలోనే సాధించుకోవడం విశేషం. పేదవాడికి నిలువ నీడ కోసం ఎందరో అధికారుల ఎదుట గొంతెత్తి నినదిస్తే పోలీసు బలగాలతో నిలువరించినప్పటికి కమ్యూనిస్టుగా తన సత్తా చాటుతూ సాక్షాత్తు ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిని అడ్డుకున్న నేపథ్యంలో మహిళ అని చూడకుండా పోలీసులు ఆమెను అరెస్ట్ చేసి జైలుకు పంపారు. అప్పటికి వెనుకంజ వేయకుండా ప్రజా క్షేమమే ఆమె ధ్యేయమంటూ పేద ప్రజల గూడు కోసం సాధించేందుకు జైలు గోడలను ముద్దాడిన కమ్యూనిస్టుగా తెగువ చూపిన సివంగి చల్లా శంకుతల.

### పోరాటాలే...కాదూ పేద ప్రజల కన్నీళ్ళు తుడిచిన చల్లా....

ప్రజా సమస్యలపై తన భర్త చల్లా భాస్కర్ సంపూర్ణ సహకారంతో ఒక పక్క పోరాటాలు చేస్తూ ఆపద సమయంలో నేనున్నానంటూ అభయమిచ్చిన చల్లా భాస్కర్-శకుంతల ప్రజల దీవెనలందుకున్నారు. కష్టల్లో కన్నీళ్ళను తుడుస్తూ కరోనా కష్టకాలంలో పేద ప్రజల కడుపునింపుతూ శకుంతల శక్తి మేరకు నిత్యవసర వస్తువులను సైతం అందచేసింది. శకుంతలక్క చల్లంగా ఉండండి... అంటూ ప్రజల దీవెనలతో ఎన్నో సాధించింది. కౌన్సిలర్‌గా ఉంటూ వార్డు ప్రజలకు సేవ చేసేందుకు ముందుకొచ్చిన ఆమె పదవీ లేకున్న ప్రజల మధ్యే తానుండాలని తలచి ప్రతిఒక్కరికి ప్రశ్నించే తత్వాన్ని అలవరిచారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు వార్డు ప్రజలకు కవాలంటూ నేరుగా కలెక్టర్‌ను నిలదీసిన ఘనత ఆమెకే దక్కింది. స్వలాభం కోసం కొందరు కౌన్సిలర్లు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరులో తన అనుచర వర్గానికి ఇస్తూ అర్హులైన వారికి అన్యాయం చేస్తుండటంతో ఆ అన్యాయాన్ని నేరుగా నిలదీయడమే కాకుండా ప్రత్యేక విచారణ కమిటీని వేసేంతవరకు మడమతిప్పని పోరాటానికి దిక్సూచిగా నిలిచింది. ఔ

### కమ్యూనిస్టు భావాలను వదులుకోలేను... చల్లా

నరనరాన జీర్ణించుకుపోయిన కమ్యూనిస్టు భావాలను చంపుకోలేక ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ ప్రజల కోసం ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆనాడు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ఉద్యమపార్టీ టి.ఆర్.ఆర్‌లో 2005- 2010 వరకు కొనసాగారు. మదిలో దాచిపెట్టుకున్న సిద్ధాంతాన్ని మరచిపోలేక కమ్యూనిస్టు వారసురాలిగా పేరుగాంచిన ఆమె ఆ పార్టీలో ఇమడలేక ప్రస్తుతం కొత్తగూడెం నియోజకవర్గంలో ఎమ్మెల్యే కూనంనేని వెంట కమ్యూ నిస్టు బిడ్డగా తిరుగుతున్నానని చెపుతున్నారు. సిపిఐ, సిపిఎం ఏ పార్టీ అయిన కమ్యూనిస్టు సిద్ధాంతాలకు కట్టుబడి ఉండటమే ఆ పార్టీలకు పెట్టుబడి లాంటిదని ఎర్రజెండాను నమ్ముకుంటే ఎన్నటికి మోసపోమని తలచి సిపిఐ బాటలో తాను కొనసాగుతున్నానని





ప్రజల అభిమానం కూడా మెండుగా ఉందని ప్రజల ఆశీర్వాద బలంతో ఎమ్మెల్యే కూనంనేని వెంట జనం కోసం ప్రభంజనల పోరాటాలకు సిద్ధమని నికచ్చిగా చెప్పారు. అందుకే ప్రజల నోటీ వెంట అప్పుడు...ఇప్పుడు... ఎప్పుడు శభాష్ చల్లా శకుంతల అక్క.



# మంత్రి తుమ్మల జన్మదినం సందర్భంగా 50 వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ దివ్యాంగులకు స్కూటి బహుకరణ

**– ప్రజా సేవలోనే ఆత్మ సంతృప్తి**

**–50 వ డివిజన్ లో తుమ్మల జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన నగర మేయర్ పునుకొల్లు నీరజ**





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన సందర్భంగా 50 వ డివిజన్ లో యాక్సిడెంట్ లో తన రెండు కాళ్లు కోల్పోయిన దావా నాగేశ్వరరావు అనే తెలంగాణ ఉద్యమ కారుడు కి స్కూటర్ ను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ పునుకొల్లు నీరజ ,డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్,సీనియర్ నాయకులు, కార్పొరేటర్ కమర్తపు మురళి బిసి సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం కార్పొరేటర్ పైడిపల్లి సత్యం పాల్గొని స్కూటర్ ను అందజేయడం జరిగింది .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తుమ్మల నాగేశ్వరావు జన్మదిన సందర్భంగా ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన 50వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ ను అభినందించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అష్టైశ్వర్య ఆయురారోగ్యాలతో ఇంకా ప్రజలకి సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని ఆ భగవంతుని కోరుకున్నారు .కార్పొరేటర్ రాపర్తి శరత్ మాట్లాడుతూ, రాపర్తి కుటుంబం గత ఎన్నో ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ,ప్రజలకు సేవ చేయడం లో ముందు వరుసలో వుంటుంది,డివిజన్ లో ఏ ఒక్కరికీ ఆపద వచ్చినా వారి వెన్నంటే ఉంటూ, సహాయం అందిస్తానని అన్నారు.మంత్రి తుమ్మల సహకారం తో డివిజన్ ను మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 50 వ డీవిజన్ నాయకులు సురపునేని బాబురావు వల్లూరుపల్లి అజయ్ ,వీరయ్య ,గంట భీమయ్య, పెరుమల్ల నరేష్, బీసీ సెల్ నాయకులు వేల్పుల రామకృష్ణ ,సాయి, 50 వ డివిజన్ యూత్ బానోత్ రఘు ఇసాక్ , సాయి, పుల్లయ్య, రూపక్ , నాని , పవన్ రవీందర్ ,అనిల్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## తుమ్మల జన్మదినం సందర్బంగా మున్సిపల్ కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ

**–కేక్ కట్ చేసిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్ విజయకుమార్.**





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు పుట్టినరోజు సందర్బంగా సతుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగినవి.ఈ కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తో కలిసి సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్ విజయకుమార్ లు పుట్టినరోజు కేక్ ను కట్ చేసి తుమ్మల జన్మదినం సందర్బంగా స్థానిక మున్సిపల్ కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏ ఎమ్ సీ చైర్మన్ దోమ ఆనంద్,సత్తుపల్లి కౌన్సిలర్స్,కల్లూరు ఏ ఎమ్ సీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,వైస్ చైర్మన్ లు, డైరెక్టర్ లు,మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి,కౌన్సిలర్లు,సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మహిళా,యూత్, ఎన్ ఎస్ యు సి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు పెద్దకోరుకొండి సబ్ స్టేషన్ పరిధిలో పలు గ్రామాలలో విద్యుత్తుకు అంతరాయం

**– అసిస్టెంట్ ఇంజనీర్ రామిరెడ్డి వెల్లడి**



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 15 :**
మండల పరిధి పెద్దకోరుకొండి 33/11 కే వీ సబ్స్టేషన్ నందు మరమ్మతులు కారణంగా విద్యుత్తు లైన్ల క్రింద చెట్లు తొలగించుట కొరకు ఉదయం 8 గంటల 30 నిమిషాల నుండి ఉదయం 10 గంటల 30 నిమిషాల వరకు వరకు చిన్నకోరుకొండి, మర్లపాడు, వెన్నవెల్లి గ్రామాలకు చెన్నూరు, యర్రబోయినపల్లి, లింగాల గ్రామాలకు విద్యుత్తు కు అంతరాయం కలుగుతుందని దీనికి సంబంధించి గృహ, వాణిజ్య , వ్యవసాయ, విద్యుత్ వినియోగదారులందరూ విద్యుత్తు అధికారులకు సహకరించాలని పెద్ద కోరుకుండి విద్యుత్తు సబ్స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీరు రామిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా తుమ్మల జన్మదిన వేడుక..



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల.నాగేశ్వరావు జన్మదిన వేడుకను శుక్రవారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు.ఆపార్టీ జిల్లా నాయకులు, మాజీ సర్పంచ్ సూరంపల్లి.రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలో కార్యకర్తల నడుమ కేక్ ను కట్ చేసి,బానసంచలు పేల్చి అభిమాన్ని చాటుతూ మంత్రి తుమ్మలకు శుభాకాంక్షలు తెలిపారు .ఒకరికొకరు స్వీట్స్ తినిపించుకుంటూ బడుగు బలహనవర్గాల ఆశ జ్యోతి పేదల పెన్నిధి అభివృద్ధి ప్రదాత తుమ్మల నిండా నూరేళ్ళు జీవించాలని కోరుకున్నారు.ఈకార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ నెల్లూరి.రమేష్, ఐ ఎన్ టి యూ సి జిల్లా నాయకులు కామతం. నాగేశ్వరావు, పానుగంటి.శ్రీను ,గోపయ్య,దేవర.వెంకన్న,కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నల పనితీరు బేష్

**చంద్రుపట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరశీలించిన డి సి ఓ గంగాధర్**



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 15 :**
మండల పరిధి చెన్నూరు సొసైటీ పరిధిలో గల చంద్రుపట్ల గ్రామంలో శుక్రవారం జిల్లా సహకార సంఘం అధికారి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు . అందులో భాగంగా ధాన్యం కొనుగోలు చేసే రైతులు ధాన్యం కొనుగోలు విషయంలో ఎటువంటి భయాందోళన చెందవద్దని వారికి సూచనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళారుల మాటలు నమ్మవద్దని ప్రతి ఒక్క రైతుకు కూడా ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో సీఈఓ దేవరపల్లి మురళీకృష్ణ చంద్రుపట్ల రైతులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలంలో గ్రామసభలు నిర్వహించిన అధికారులు



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**
సింగరేణి(కారేపల్లి నవంబర్ 15 గిరిజనుల ఆరాధ్యుడు భగవాన్ బిర్శ ముండా 150వ జయంతి పురస్కరించుకోని కారేపల్లి మండలంలోని 8 గ్రామ పంచాయతీలలో శుక్రవారం పేసా గ్రామసభలు నిర్వహించినట్లు ఎంపీడీవో జీ.సురేందర్ తెలిపారు. బాజుమల్లాయిగూడెం, భాగ్యనగర్ తండా, చీమలపాడు, దుబ్బతండా, గిద్దవారిగూడెం, మాధారం, మాణిక్యారం, పేరుపల్లి గ్రామపంచాయతీలలో గ్రామసభలు జరిపామన్నారు. గ్రామ సభలలో గిరిజన చట్టాలపై అవగాహన కల్పించటం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీజీవో జీ.సురేందర్, ఎంపీవో మల్లెల రవీంద్ర ప్రసాద్, కార్యదర్శులు, ఉపాధి హామీ అధికారులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన ఒంగోలు ఎద్దుల పోటీలు





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
మండల పరిధి లోని రాజేశ్వరపురం లో కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈ నెల 12 నుంచి 15 వరకు ఒంగోలు జాతి ఎద్దుల బల ప్రదర్శన పోటీలను నిర్వహించారు .ఉమ్మడి తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన ఒంగోలు ఎద్దులను పోటీలో పాల్గొన్నాయి.చివరి రోజు న న్యూ కేటగిరి విభాగం కు పోటీ జరిగింది.అత్యంత ఉత్సహాభరితంగా జరిగాయి.పోటీలను తిలకించేందుకు భారీ ఎత్తున తరలివచ్చారు.ఈ పోటీలో ఏపీలోని బాపట్ల కు కెందిన శివరామకృష్ణ, శిరీష లకు చెందిన జత ప్రథమ స్థానం ను సాధించారు.హైద్రాబాద్ కు చెందిన రోహన్ బాబు జత ద్వితీయ స్థానం,ఏపీలోని పెనుగ్రంచిప్రోలు కు చెందిన దేవభక్తిని సుబ్బారావు జత తృతీయ స్థానం.పల్నాడు కు చెందిన యర్రా ఏసుబాబు జత నాల్గొవ స్థానం,గన్నవరం కు చెందిన కొలుసు శ్రీనివాసరావు పదో స్థానం,కృష్ణ జిల్లా కు చెందిన ఆర్.వీ.ఎస్. బ్రదర్స్ జత ఆరోస్థానం.సూర్యాపేట జిల్లా,హుజూర్నగర్ చెందిన సహస్ర యాదవ్ జత ఏడో స్థానం, మఠంపల్లికి చెందిన నరసయ్య ఎనిమిదో స్థానంలో సాధించాయి. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.అనంతరం నిర్వాహకులు దయాకర్ రెడ్డి,దండా ప్రవీణ్ లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మంచి కా ర్యాలయం ఇన్చార్జి తంబూరు దయాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,కాంగ్రెస్ పార్టీ నాయకులు శాఖమూరి రమేష్,దండా ప్రవీణ్,ఎర్రబోయిన నరసయ్య,చిట్యాల రమేష్, బచ్చ లకూరి నాగరాజు, కడియాల నరేష్,దండా సత్యనారాయణ, బాలాజీ తండా వెంకటేశ్వరరావు, ఆర్ ప్రవీణ్,కే ఉపేందర్,సుధీర్ పాల్గొన్నారు.

## శైవ క్షేత్రాల్లో కార్తీక పౌర్ణమి శోభ

**–కిక్కిరిసిన శైవ క్షేత్రాలు,**

**– ముక్కంటికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు**

**– శివనామస్మరణతో మారుమోగిన నీలాద్రి ఆలయం**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
కార్తీక మాసంలోని కార్తీక పౌర్ణమి సందర్భంగా పెనుబల్లి మండలంలోని శైవ క్షేత్రాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. తెల్లవార జాము నుండి భక్తులు శివ దర్శనం కోసం పోటెత్తారు. పెనుబల్లి మండలంలోని నీలాద్రిశ్వరుని ఆలయం, విఎం బంజర్ దుర్గా మల్లికార్జున ఆలయం, పెనుబల్లి గ్రామంలోని సుబ్రహ్మణ్యేశ్వర ఆలయం, తలపెంట, గంగదేవపాడు, లింగగూడెం, మర్లకుంట గ్రామాల్లోని శైవక్షేత్రాల్లో భక్తులు శివ దర్శనం చేసుకున్నారు. పెనుబల్లి మండలంలో సుప్రసిద్ధ శైవ క్షేత్రం నీలాద్రిశ్వరుని ఆలయంలో భక్తులు భారీగా తరలివచ్చి పరమేశ్వరునికి అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారి సన్నిధిలో భక్తులు 365 ఒత్తులు వెలిగించి తమ మొక్కలను చెల్లించుకున్నారు.

# లారీ తో తొక్కించి వ్యక్తిని చంపిన కేసులో డ్రైవర్ అరెస్ట్

## –మధిర సీఐ మధు వివరాల వెల్లడి




**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
ఈనెల 12వ తారీకు మధిర మండలం కృష్ణాపురం గ్రామం వద్ద ఒక వ్యక్తిని లారీ తో తొక్కించి హత్య చేసిన లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి లారీని సీజ్ చేసినట్లు మధిర సీఐ మధు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. వివరాల్లోకెళ్తే ఈనెల 11వ తేదీన ఏపీ 39 టీ0979 నెంబరు గల లారీలో కందిపప్పు లోడుతో రాత్రి సుమారు 10 గంటలకు రామిశెట్టి దుర్గారావు మరియు క్లీనర్ పింగళి మల్లారెడ్డి నాగపూర్ నుండి బయలుదేరి మంచిర్యాల, కరీంనగర్, వరంగల్, ఖమ్మం మీదుగా 12వ తేదీ రాత్రి 7 గంటలకు వైరా చేరుకొని అక్కడి నుండి మధిర మీదుగా విజయవాడ వెళ్దామని వారు వైరా నుండి వస్తుండగా వైరా దాటిన తర్వాత టూ వీలర్ పై వెళ్తున్న కొలికి పోగు సోమయ్యను ఓవర్టేక్ చేసుకుని వస్తున్న క్రమంలో లారీ, టూవీలర్ కు కొద్దిగా తగలగా సదరు టూ వీలర్ కొలికపోగు సోమయ్య లారీని వెంబడిస్తూ పాలడుగు క్రాస్ రోడ్డు వద్ద లారీని ఆపి లారీ డ్రైవర్ రామిశెట్టి దుర్గారావుతో వాదన జరిగింది, అయినా లారీ డ్రైవర్ ఏమి పట్టించుకోకుండా మరల మధిరవైపునకు వస్తుండగా, మళ్లీ కొలికే పోగు సోమయ్య లారీని వెంబడిస్తూ మధిర మండలం కృష్ణాపురం గ్రామం వద్దకు వచ్చేసరికి అట్టి లారీని అడ్డగించి ఆపినాడు అప్పుడు లారీ డ్రైవర్ మరియు క్లీనర్ లారీని ఆపి దిగివచ్చి మా లారీని ఎందుకు ఆపుచున్నావు అని సోమయ్య ను అడుగగా లారీ డ్రైవర్ తో వాగ్వి వివాదానికి దిగిన సోమయ్యను లారీ క్లీనర్ చేతులతో నెట్టినాడు. తర్వాత ఆ సమయంలో అక్కడికి ఇద్దరు బాటసారులు వచ్చి వాళ్లకు సర్ది చెప్పి వారు వెళ్ళిపోయినారు, అప్పుడు సోమయ్య తో లారీ డ్రైవర్ మేము చాలా దూరం వెళ్ళాలి మాతో గొడవ పడొద్దు వెళ్లిపోమని చెప్పిన వినలేదు తర్వాత లారీ డ్రైవర్ లారీ ఎక్కి స్టార్ట్ చేసినా కూడా సోమయ్య లారీ ముందు నుంచి కదలట్లేదు, ఎంత చెప్పినా వినడం లేదని లారీ క్లీనర్ తొక్కింకుకోని పోనీ అనగా డ్రైవరు లారీని అతని పైనుంచి ఎక్కించగా సోమయ్య తల పగిలి శరీరం చిద్రం కావటం వలన లారీ డ్రైవర్ మరియు క్లీనర్ అతను చనిపోయి నాడు అనుకోని అక్కడి నుండి వెళ్ళిపోయి దెందుకూరు గ్రామం దాటిన తర్వాత నిదానపురం క్రాస్ రోడ్డు మూలమలుపు వద్ద యల్లమ్మ గుడి పక్కన గల దారిలో లారీని పెట్టి అక్కడి నుండి వారు పారిపోయినారు. తిరిగి 15వ తారీకు లారీని తీసుకువెళదామని నందిగామ నుండి నేరస్తులు లారీ వద్దకు రాగా లారీ డ్రైవర్ మరియు లారీ క్లినర్ని మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ భార్గవి తన సిబ్బందితో చాకచక్యంగా వారిద్దరిని పట్టుకొని అరెస్టు చేసి లారీలు సీజ్ చేసినట్లు సీఐ మధు తెలిపారు.

# వైరాలో టిడిపి విస్తృతస్తాయి సమావేశం





**వైరాసూర్యమేజర్ న్యూస్ః–**
వైరా మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లోశుక్రవారము వైరా నియోజకవర్గ స్థాయి విస్తరణ స్థాయి సమావేశం నిర్వహించబడినది ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు వివిధ నియోజకవర్గాలు బాధ్యులు పాల్గొన్నారు చెరుకూరి చలపతిరావు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఈ కార్యక్రమంలోన తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు గురించి పార్టీ విస్తరణ మరియు రాబోయే రోజుల్లో పార్టీ అనుసరించవలసిన విధానాలపై ప్రధానంగా చర్చించడం జరిగినది ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు కనగల సాంబశివరావు మరియు జిల్లా కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి కొండబాల కరుణాకర్ జిల్లా బాధ్యులు కేతినేని హరీష్ రావు వివిధ మండల అధ్యక్షులు ఏనుకూరు మాజీ ఎంపీపీ వరలక్ష్మి రామయ్య వైరం మండల బాధ్యులు సురేందర్ పట్టణ అధ్యక్షులు ప్రతీపు వైరా మండల తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ బాధ్యులు పాల్గొని పార్టీ సభ్యత నమోదు పై అవగాహన కార్యక్రమానికి వివరించడం జరిగినది ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ వాసిరెడ్డి మాట్లాడుతూ సభ్య నమోదు కార్యక్రమానికి పార్టీకి ఎంతో సేవ చేయవలసిన వారు అనుసరించిన భవిష్యత్తులో పార్టీకి అధికారంలోకి రావడానికి ఎన్ డి ఏ భాగ్యంలో కలుపుకొని తెలంగాణ అధికారం దిశగా ప్రయాణం కొనసాగుతూంచాలని ఆదేశించారు కావున ప్రతి కార్యకర్త ఈ విషయాన్ని గుర్తించుకొని రాజకీయ ప్రయోజనాలు కాకుండా అన్నారు ఈ కార్యక్రమానికి వివిధ మండల బాధ్యులు మాజీ సొసైటీ అధ్యక్షులు మధుసూదన్ రావు మోత్కూరి వెంకటేశ్వరావు శ్రీను మండల కార్యదర్శి కృష్ణయ్య తెలుగు యువత అయ్యప్ప మురళి శ్యాంసుందర్ తెలుగు మహిళ అధ్యక్షురాలు రాణి జూలూరుపాడు మండల బాధ్యులు లక్ష్మణరావు కొంజెర్ల మండల అధ్యక్షులు తాత సుధాకర్ రావు దామా సీను మేలుకూరు బాధ్యులు జనార్ధ న్ రాష్ట్ర బాధ్యులు మల్లంపాటి అప్పారావు కృష్ణ ప్రసాదు చెరుకూరి చలపతిరావుతదితరులు పాల్గొన్నారుచలపతిస్తున్న తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు గురించి పార్టీ విస్తరణ మరియు రాబోయే రోజుల్లో పార్టీ అనుసరించవలసిన విధానాలపై ప్రధానంగా చర్చించడం జరిగినది ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు కనగల సాంబశివరావు మరియు జిల్లా కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం పాలేరు నియోజకవర్గ ఇన్చార్జి కొండబాల కరుణాకర్ జిల్లా బాధ్యులు కేతినేని హరీష్ రావు వివిధ మండల అధ్యక్షులు ఏనుకూరు మాజీ ఎంపీపీ వరలక్ష్మి రామయ్య వైరం మండల బాధ్యులు సురేందర్ పట్టణ అధ్యక్షులు ప్రతీపు వైరా మండల తెలుగుదేశం పార్టీ గ్రామ శాఖ బాధ్యులు పాల్గొని పార్టీ సభ్యత నమోదు పై అవగాహన కార్యక్రమానికి వివరించడం జరిగినది ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ వాసిరెడ్డి మాట్లాడుతూ సభ్య నమోదు కార్యక్రమానికి పార్టీకి ఎంతో సేవ చేయవలసిన వారు అనుసరించిన భవిష్యత్తులో పార్టీకి అధికారంలోకి రావడానికి ఎన్ డి ఏ భాగ్యంలో కలుపుకొని తెలంగాణ అధికారం దిశగా ప్రయాణం కొనసాగుతూంచాలని ఆదేశించారు కావున ప్రతి కార్యకర్త ఈ విషయాన్ని గుర్తించుకొని రాజకీయ ప్రయోజనాలు కాకుండా అన్నారు ఈ కార్యక్రమానికి వివిధ మండల బాధ్యులు మాజీ సొసైటీ అధ్యక్షులు మధుసూదన్ రావు మోత్కూరి వెంకటేశ్వరావు శ్రీను మండల కార్యదర్శి కృష్ణయ్య తెలుగు యువత అయ్యప్ప మురళి శ్యాంసుందర్ తెలుగు మహిళ అధ్యక్షురాలు రాణి జూలూరుపాడు మండల బాధ్యులు లక్ష్మణరావు కొంజెర్ల మండల అధ్యక్షులు తాత సుధాకర్ రావు దామా సీను మేలుకూరు బాధ్యులు జనార్ధ న్ రాష్ట్ర బాధ్యులు మల్లంపాటి అప్పారావు కృష్ణ ప్రసాదు చెరుకూరి చలపతిరావుతదితరులు పాల్గొన్నారు

# కార్య సాధకుడు మంత్రి తుమ్మల

## – కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తుమ్మల జన్మదిన వేడుకలు.



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు పెనుబల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, తుమ్మల అభిమానులు ఘనంగా నిర్వహించారు. పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వివిఎం బంజర్ ఆర్కే ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన తుమ్మల జన్మదిన వేడుకలకి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తుమ్మల నాగేశ్వరరావు అభిమానులు పాల్గొని కేకును కత్తిరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిత్య కృషివల్యుడు, కార్యసాధకుడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అని పలువురు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైన పొట్లపల్లి వెంకటేశ్వరరావుని పెనుబల్లి మండల కాంగ్రెస్ కమిటీ అభినందనలు తెలిపి జిల్లా నాయకులు సోమరాజు సీతారామారావు కాంగ్రెస్ కండువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమంరాజు సీతారామారావు, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, పంది వెంకటేశ్వరరావు, నీలాద్రి ఆలయ కమిటీ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, ఏఎంసీ ఉపాధ్యక్షులు రాజబోయిన కోటేశ్వరావు, చీకటి రామారావు, కీసరి శ్రీనివాస్ రెడ్డి, సూర్యదేవర రవికుమార్, కాకా వెంకటేశ్వర్లు, బొర్రా కోటేశ్వరావు, గూడూరు మాధవరెడ్డి, మిట్టపల్లి కిరణ్ కుమార్, మోరంపూడి సునీల్, పసుమర్తి చంద్రావు, మేకతొట్టి కాంతయ్య, అలుగోజు చిన్నస్వామి, ఈడా కమలాకర్, మోరంపూడి బాబురావు, షేక్ కరిముల్లా, ఆళ్ల రాజశేఖర్, గోగినేని రమేష్, కావిటి శ్రీను, గద్దె శ్రీను, మామిళ్ళ సత్యనారాయణ, దొంతు మాధవరావు, ఆళ్ల రమేష్, రామకృష్ణారెడ్డి, వంగ నిరంజన్, బల్లి కాసులు, వేముల కృష్ణయ్య, చింత నిప్పు సత్యం, తెల్లూరి శేఖర్, గోదా చెన్నారావు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం అనేది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

## – ఎమ్మెల్యే మట్ట, – సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మండల పరిధిలోని 27 సీఎం రిలీఫ్ ఫండ్ 8,46,500 రూపాయలు విలువ గల చెక్కులను లబ్ధిదారులకు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అందజేసినారు. వీరు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేసి అర్హులు గల ప్రజలు అందరికి కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అందుతాయి అని మరెన్నో కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే దిశగా ప్రభుత్వం ప్రణాళిక లు రూపొందిస్తుంది అని సర్వే లు పూర్తి కాగానే త్వరలో ఇందిరమ్మ ఇల్లు,2 లక్షలు రుణమాఫీ, సన్న రకం ధాన్యం కు క్వింటాకు 500 రూపాయలు బోనస్ తో రైతు సోదరులకు అందుతున్నాయి అని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని పేద ప్రజల ప్రభుత్వం అని ఆరోగ్య శ్రీ తో పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు, అత్యవసరం అయినా వైద్యం అందుతుంది అని 200 యూనిట్లు లోపు ఉచిత కరెంటు , ఉచిత బస్సు ప్రయాణం పథకం తో మహిళల్లో ఆనందం గా వున్నారు అని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సీనియర్ నాయకులు చల్లగుర నరసింహారావు, కాంగ్రెస్ నాయకులు కమల్ భాష, వార్డు కౌన్సిలర్ అప్పారావు, సత్తుపల్లి కౌన్సిలర్స్, కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ లు, డైరెక్టర్ లు, సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్ ఎస్ యు ఐ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక వారసత్వం పరిరక్షించే దిశగా చర్యలు....

## -జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

గిరిజన సాంస్కృతిక వారసత్వం, జాతీయ గౌరవాన్ని పరిరక్షించి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం ధర్తి ఆబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు గిరిజన గౌరవ దినోత్సవ సమారోహము సందర్భంగా స్థానిక గిరిజన భవన్ లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి పాల్గొని, ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిణి మాట్లాడుతూ, గిరిజన సాంస్కృతిక వారసత్వం, జాతీయ గౌరవాన్ని పరిరక్షించి , దేశ చరిత్ర సంస్కృతి లో గిరిజన సమాజాల సహకారాన్ని స్మరించుకునేందుకు భారత దేశ ప్రభుత్వం నవంబర్ 15వ తేదీన జన జాతీయ గౌరవ దివాస్ గా నిర్వహిస్తుందని, ధర్తీ ఆబా భగవాన్ బిర్సా ముండా జయంతి నాడు ఈ వేడుకలు జరుగుతాయని తెలిపారు. ధర్తీ అబా భగవాన్ బిర్సా ముండా 19వ శతాబ్దానికి చెందిన ప్రముఖ ఆదివాసి ప్రజా నాయకుడు, ఈయన నేతృత్వంలో ఉల్గులాన్ ఒక గొప్ప ఉద్యమం నడిచిందని అన్నారు. 1875 నవంబర్ 15న జార?ండ్ రాష్ట్రం రాంచీలో ఉలీహతు గ్రామంలో



జన్మించారని తెలిపారు. బ్రిటీష్ పాలకుల అరాచకం వల్ల తన సమాజం ఎదుర్కొంటున్న దుస్థితి గురించి ఆలోచించి పోరాటం చేశారని అన్నారు. ప్రస్తుత సంవత్సరం 4వ జన జాతీయ గౌరవ దివస్ వేడుకలు నిర్వహించుకుంటున్నామని, మన తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమం గురించి ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. బడ్జెట్లో ఎస్టీల ప్రత్యేక అభివృద్ధి నిధి కింద 17 వేల 56 కోట్లను ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దరి అభ జాతీయ గ్రామీణ ఉత్కర్ష యోజన క్రింద గిరిజన జనాభా అధికంగా ఉండే గ్రామాల్లో ఆరోగ్యం, విద్య జీవనోపాధి వంటి కీలక రంగాల అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందని అన్నారు.వేడుకల్లో చేపట్టిన గిరిజన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి.











ఈ కార్యక్రమంలో సహాయ గిరిజన సంక్షేమ అధికారులు జహీరుద్దీన్, సత్యవతి, గిరిజన సంఘం అధ్యక్షులు భూక్యా వీరభద్రం, సంత్ సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బి. కిషన్ నాయక్, ఏపీఎంఓ రాములు, జిసిసి మేనేజర్, గిరిజన సంఘాల నాయకులు మంగ్య నాయక్, బి. శోభన్ నాయక్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బాల సాహిత్య కవి సమ్మేళనానికి సునంద హాజరు

## -ఖమ్మం జిల్లాకు దక్కిన అరుదైన గౌరవం

**ఖమ్మం, నవంబర్ 15:**

కేంద్ర బాల సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఉత్తర ప్రదేశ్‌లోని లక్నోలో నిర్వహించిన బాల సాహిత్య కవి సమ్మేళనం శుక్రవారం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ఇరు తెలుగు రాష్ట్రాల తరుపున ఖమ్మం జిల్లాకు చెందిన ప్రముఖ బాల సాహితీ వేత్త, ఉపాధ్యాయురాలు పురిమళ్ల సునంద ఒక్కరే హాజరు అయ్యారు. ఈ సందర్భంగా సునంద హిందీ, ఇంగ్లీష్, తెలుగులో గానం చేసిన బాల గేయాలు సాహితీ వేత్తల నుండి ప్రశంసలు అందుకున్నాయి.ఈ కార్యక్రమాన్ని బాల సాహిత్య అకాడమీ అధ్యక్షులు మాధవ్ కౌశిక్, ఉపాధ్యక్షులు కుముద్ శర్మ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లతా హిరాని (గుజరాతీ), సురేంద్ర విక్రమ్ (హిందీ), కోసినామ్ మంగోల్ (మణిపురి), షోహబ్ నిజాం (ఉర్దూ) పాల్గొన్నారు.






# వైరా ఆర్టీసీ బస్టాండ్ లో చింతన్న హొటల్‌ను ప్రారంభించిన డిఎం శంకర్రావు

**వైరాసూర్యమేజర్ న్యూస్::-**

వైరా ఆర్టీసీ బస్టాండ్ నందు చింతన్న హొటల్ ను శుక్రవారం మధిర డిఎం దాసరి శంకర్రావు ప్రారంభించారు .ఈ సందర్భంగా డిఎం దాసరి శంకరరావు మాట్లాడుతూ వైరా ఆర్టీసీ బస్టాండ్ నందు ప్రయాణికులకు రుచికరమైన ఆహార పదార్థాలను అందించడం జరుగుతుందని ప్రయాణికులు చింతన్న హొటల్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు .అనంతరం హొటల్ నిర్వాహకులు దొంతేబోయిన చింతయ్య మాట్లాడుతూ ప్రజలకు రుచికరమైన భోజనం అందించడం ఉదయం పూట నాణ్యతతో కూడిన టిఫిన్ ,మధ్యాహ్నం పూట భోజనం ,సాయంత్రం పూట టిఫిన్ మరియు భోజనం హొటల్లో ఉంటాయని తెలిపారు .ఈ హొటల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో దొంతేబోయిన గోపి ,దొంతేబోయిన నరేష్ ఆర్టీసీ ఎస్ఎం నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు



# అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకోవాలి .....

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## -గ్రూప్ -3 పరీక్షల నేపథ్యంలో అభ్యర్థులకు పలు సూచనలు జారీచేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ అభ్యర్థులు ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 17 ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3.00 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు రెండు సెషన్లు, నవంబర్ 18న ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు గ్రూప్-3 పరీక్షలు జరుగుతాయని, ఖమ్మం జిల్లాలో మొత్తం 27 వేల 984 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయనున్నారని, వీరి కోసం 87 పరీక్షా కేంద్రాలను సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8-30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1-30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్షా కేంద్రాల గేటు ఉదయం 9-30 గంటలకు, మధ్యాహ్నం 2-30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్ష కేంద్రంలోకి ఎవ్వరిని అనుమతించడం జరగదని, అభ్యర్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు తమ వెంట బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్నులు, ఫోటోతో కూడిన హాల్ టికెట్, ప్రభుత్వంచే జారీ చేసిన ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ తీసుకుని రావాలని తెలిపారు.హాల్ టికెట్ లో ఫోటో సరిగ్గా లేకపోతే అభ్యర్థి 3 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు



గెజిటెడ్ అధికారి లేదా చివర చదివిన విద్యాసంస్థ ప్రిన్సిపల్ సంతకంతో తీసుకువచ్చి పరీక్షా హాల్లో ఇన్విజిలేటర్ కు అప్పగించాలని అన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఒక రోజు ముందుగా వెళ్లి చూసుకోవాలని కలెక్టర్ సూచించారు.పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, పేజర్స్, సెల్ఫోన్, టాబ్లెట్స్, పెన్ డ్రైవ్, బ్లూటూత్ డివైజెస్, వాచ్, మాథమేటికల్ టేబుల్, లాగ్ టేబుల్, హ్యాండ్ బ్యాగ్స్, జోలాస్, పౌచెస్, రైటింగ్ ప్యాడ్స్, నోట్స్, చార్ట్స్, లూజ్ షీట్స్, జువెలరీ (మంగళసూత్రం, గాజులు సంబంధ ఐటెంలు మినహాయించి), ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని, చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని షూస్ వేసుకోవద్దని అన్నారు.బయోమెట్రిక్ ఇవ్వని అభ్యర్థుల ఓఎంఆర్ షీట్ వ్యాలీడ్ కాదని, బయోమెట్రిక్ విధానం ఉన్న నేపథ్యంలో అభ్యర్థులు మెహందీ, టాటూ వంటివి పెట్టుకోవద్దని అన్నారు. ప్రతి పేపర్ సమయంలో అభ్యర్థి ఇన్విజిలేటర్ సమక్షంలో హాల్ టికెట్ పై సంతకం పెట్టాలని అన్నారు. మోడల్ ఓఎంఆర్ షీట్లను వెబ్ సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకుని సరిగ్గా బబుల్స్ చేయడం ప్రాక్టీస్ చేయాలని, ఓఎంఆర్ షీట్ ను సరిగా చెక్ చేసుకోవాలని, పరీక్ష పూర్తయ్యే వరకు అభ్యర్థులు పరీక్ష హాల్ విడిచి వెళ్ళుటకు వీలులేదని, నిబంధనలు పాటిస్తూ, సజావు పరీక్షల నిర్వహణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# అంబేద్కర్ నగర్ నందు ఉచిత వైద్య శిబిరం

## - సింగరేణి ఆధ్వర్యం లో

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



మండల పరిధి లోని కిష్టారం ఓసి ప్రభావిత ,పరిసర గ్రామాలనందు మౌలిక సౌకర్యాల కల్పనలో భాగముగా కొత్తగుడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు ఆదేశాల మేరకు ఉచిత వైద్య శిబిరం అంబేద్కర్ నగర్ ప్రాథమిక పాఠశాల నందు తేది:15.11.2024 శుక్రవారం నాడు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగ పి.ఓ యం.వి. నరసింహారావు హాజరైనారు.ఈ వైద్య శిబిరం నందు వివిధ రకముల పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో సింగరేణి వైద్యురాలు డాక్టర్ సిరీష , వారి వైద్య బృందం పాల్గొనారు.ఈ కార్యక్రమంలో పి.ఓ. యం.వి. నరసింహారావు తో పాటు కిష్టారం పంచాయితి సెక్రెటరీ యం.వి రమణ , డాక్టర్ సిరీష ,వెల్ఫేర్ ఆఫీసర్ సందీప్ , కిష్టారం గ్రామస్తులు పాలకుర్తి రాజు , యూనియన్ నాయకులు కిషోర్ ఏ ఐ టి యు సి శ్రీ బాలాజీ మరియు 60 మంది అంబేద్కర్ నగర్, కిష్టారం గ్రామస్తులు పాల్గొన్నారు.

## జన నాయకుడు మంత్రి తుమ్మలకు జన్మదిన శుభాకాంక్షలు..

### -మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు..







**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )-**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మారు మూల ఏజెన్సీ ప్రాంతాలలో సైతం మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సేవలు, కొనసాగించారు. నాలుగు దశాబ్దాల రాజకీయ జీవితంలో రహదారులు లేనటువంటి వాజేడు,వెంకటాపురం, గుండాల, రహదారుల సౌకర్యం కల్పించి ప్రజలలో చైతన్యం కలిగించిన మహా నాయకుడు, అపర భగీరధుడు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అని మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి తుమ్మల నాగేశ్వరావు పుట్టినరోజు సందర్భంగా ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. అభివృద్ధి తప్ప స్వార్థం లేని నిస్వార్థపరుడు ప్రజా సంక్షేమానికి నిత్యం తపించే రైతు బాంధవుడు తుమ్మల అని అన్నారు. రైతుల కళ్ళల్లో ఆనందం చూడాలనే ఉద్దేశంతో భక్త రామదాసు, సీతారామ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతుల కుటుంబాలలో ఆనందోత్సవాలు వెల్లు విరిసేందుకు ప్రత్యేక కృషిని చేశారని అన్నారు ఈ ప్రాంతంలో పామాయిల్ పంటను విస్తరింపజేసి రాయితులను రాజు చేసే దిశలో వ్యవసాయ రంగానికి నూతన వరవడిని పరిచయం చేసి అధిక లాభాల కోసం పామాయిల్ పంటతో పాటు అంతర్గత పంటలను వేసుకోవాలని రైతులకు పిలుపునిచ్చి రైతు బిడ్డగా ఆయన సేవలను కొనసాగించారు. నిత్యం ప్రజల శ్రేయస్సు కోసం తపించే మహోన్నతమైన వ్యక్తి మంత్రి తుమ్మల నాగేశ్వరావు అని అన్నారు. ఈ క్రమంలోనే రానున్న కాలంలో ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం కోసం ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు, ఇవ్వాలని నిత్యం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన అభిమాని, హృదయ స్థానికుడు మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు ఆకాంక్షించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### - ఎమ్మెల్యే కూనంనేని



**పాల్వంచ, సూర్య (మేజర్న్యూస్)**

సహకార సంఘాల ద్వారా ఏర్పాటు చేసే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరను పొందాలని కొత్తగూడెం నియోజకవర్గం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని సోముల గూడెంలో సొసైటీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారిలను ఆశ్రయించవద్దని, వారికి ధాన్యం విక్రయించి, నష్టపోవద్దని అన్నారు. ధాన్యం కేంద్రానికి తీసుకు వచ్చేప్పుడు రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ విజయభాస్కర్ రెడ్డి, వ్యవసాయ శాఖాధికారి శంభో శంకర్, సివిల్ సప్లై డీటీ ఎస్.శ్రీనివాసులు, కో-ఆపరేటివ్ సీనియర్ ఇన్స్పెక్టర్ వరుణ్, రూరల్ ఆర్ఐ హచ్చ, ఎం.పి.ఓ నారాయణ, మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, ముత్యాల విశ్వనాథం, తదితరులు పాల్గొన్నారు.

# చండీమాత ఒక ప్రచండ శక్తి

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**

చండీమాత ఒక ప్రచండ శక్తి. ఆమె ఆదిపరాశక్తి, జ్ఞాన శక్తి, క్రియా శక్తి, విద్యా శక్తి కుండలినీ శక్తి. లోక కళ్యాణం కోసం, విశేష కార్యసిద్ధి కోసం, సకల చరాచర జగత్ సృష్టి లకు మూల కారణం, అని జగన్మాతను ఆరాధించటం అనాదిగా వస్తుంది. రాముడు వనవాసంలో ఉన్నప్పుడు సీతదేవి జాడ కోసం, అలాగే.. పాండవులు వనవాసం చేసేటప్పుడు కౌరవుల మీద యుద్ధం గెలవడానికి, జగన్మాత ఆ చండీ పరదేవతను ఆరాధించారు. కలికాలంలో... అకాల మృతుదోష నివారణకు, సకల అరిష్ట దోష నివారణకు, అనారోగ్యాల భారీన పడకుండా ఉండడానికి, ప్రజల సుభిక్షం, సురక్షితం కోసం చండీయాగం బ్రమ్మస్త్రంగా ఉపయోగపడుతుంది. ఆయురారోగ్యాలు, సిరిసం పదలు, అష్టైశ్వర్యాల కోసం చండీ యాగం నిర్వహి ంచడం, పాల్గొనడం భక్తుల పూర్వ జన్మ సుకృతం. అలాంటి మహిమాన్వితమైన సహస్ర చండీ సహిత మహా రుద్రయాగం మన ఖమ్మం లో జరగడం గొప్ప సువర్ణ అవకాశం. మన అదృష్టం.పాల్గొనండి... చూడండి... చే యుతనివ్వడి.... చండీ అమ్మవారి కృపకు పా త్రులు కండి.సహస్ర చండీ సహిత వారాహి, ప్రత్యంగిరా, బగళా, శ్రీవిద్యా పూర్వకమహా రుద్ర యాగం **యాగశాల వేదిక:**G - PLEX స్థలం, SBIT కాలేజీ రోడ్ ఎదురుగా, ఫైవ్ ఎలిమెంట్స్ ప్రక్కన, మమత రోడ్, ఖమ్మం. స్వస్తిశ్రీ వ్యావ హారిక చాంద్రమాన శ్రీ క్రోది నామ సంవ త్సర 24-11-2024 ఆదివారం నుండి 29-11-2024 శుక్రవారం వరకు జరుగును.సహస్ర చండీ యాగంలో పాల్గొ నదలచిన భక్తులు, దాతలు సంప్రదిం చండి.భవ్యశ్రీ హృద్ధాశ్రమం & జ్యోతిషయాలయం, ఖమ్మం 77020 48983, 9666334674




# గేటుకారేపల్లి ఆలయంలో ఎమ్మెల్యే దంపతుల పూజలు..

## -మండలానికి విద్యుత్,బీటీ రోడ్లకు ఎమ్మెల్యే హామీ..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్ 15) వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దంపతులు కార్తిక పౌర్ణమిని పురస్కరించుకోని శుక్రవారం కారేపల్లి మండలం గేటుకారేపల్లిలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. సతీమణి లలిత, కుమారుడు విగ్నేష్, కూతురు గాయత్రిలతో కలిసి ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు పర్సా ట్రస్ట్ చైర్మన్ పర్సా పట్టాబి రామారావు, పర్స సన్నత్కుమార్, దేవాదాయశాఖ ఆలయ ఇంచార్జీ పగడాల మోహన్కృష్ణ లు ఆలయ మర్యాదలతో స్వాగతం ఫలికారు. అర్చకులు వలివేటి సురేంద్రశర్మ ఎమ్మెల్యే దంపతుల చేత శివలింగానికి ఆభిషేకాలు, పూజలు చేయించారు. అనంతరం అయ్యప్ప మాలధారుల పీఠంను సందర్శించి ప్రత్యేక పూజలు చేసి అయ్యప్పల ఆశీర్వాదలు తీసుకున్నారు. విద్యుత్, బీటీ రోడ్లకు ఎమ్మెల్యే హామీ గేటుకారేపల్లి నుండి శివాలయం వరకు విద్యుత్ సౌకర్యం, బీటీ రోడ్డు, గేటుకారేపల్లి నుండి స్మశాన వాటిక వరకు బీటీ రోడ్డు నిర్మించాలని, ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్నాయక్ కు వినతి పత్రం ఇచ్చారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో ఫోన్లో మాట్లాడి



పనులకు సంబంధించి ప్రతిపాధనలు పంపాలని కోరారు. ఇల్లందు గేటుకారేపల్లి డోర్నకల్కు ఆర్టీసీ బస్ సౌకర్యం వారం రోజులలో ఏర్పాటుకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, బానోత్ రామమూర్తి, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్, అడ్డగోడ ఐలయ్య, మల్లెల నాగేశ్వరరావు, పెద్దబోయిన ఉమాశంకర్, బానోత్ హిరాలాల్, గుగులోత్ భీముడు, దారావత్ వినోద్, కడియాల సుధాకర్, బానోత్ సంతోష్, నాగవేణి, షఫీ, తొగరు శ్రీను పాల్గొన్నారు.

## ఏఎంసి కల్లూరు వారి నుండి 50 పరదా పట్టాలు

### - ఖమ్మం సివిల్ సప్లై నుండి 20 వేల గోనే సంచులు రైతులకు అంద్బుటులో

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 15 :**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి రాజేంద్ర గౌడ్ దాన్యం కొనుగోలు కేంద్రానికి 20 వేల గోనె సంచులు అందు బాటులో ఉన్నాయని అందులో భాగంగా ధాన్యం తడవకుండా ముందస్తుగా ఏఎంసి కల్లూరు వారి నుండి 50 పరదా పట్టాలు అందుబాటులో ఉన్నాయని ఆర్డిఓ రాజేంద్ర గౌడ్ తెలిపారు అకాల వర్షాలు వల్ల ధాన్యం తడవకుండా ఉండాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర సర్కార్ ఈ అవకాశాన్ని రైతులకు కల్పించిందని ఆర్డీవో తెలిపారు. అంతే కాకుండా డి యం ఓ చైర్పర్సన్ ఆదేశాల మేరకు సత్తుపల్లి మార్కెట్ కమిటీ నుండి కూడా 50 టార్ఫలిన్స్ పట్టాలు కూడా కల్లూరు వ్యవసాయం మార్కెట్ కమిటీ సిబ్బంది పుల్లయ్య బంజరు ధాన్యం కొనుగోలు కేంద్రానికి అందజేయటం కూడా జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు డివిజనల్ అధికారి రాజేంద్ర గౌడ్ , ఆర్ ఐ అన్వర్ అటెండర్ రామారావు ఏపీఎం మాదాసు వెంకట రామారావు , రామలక్ష్మి చింతంశెట్టి రజిని కమిటీ సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముత్తారం శ్రీ సీతారామచంద్రస్వామి తెప్పోత్సవం

**ముదిగొండ, సూర్య మేజర్ న్యూస్:-**



ముదిగొండ మండలం ముత్తారం శ్రీ సీతారామ చంద్రస్వామి వారు కార్తీక పౌర్ణమి సందర్భంగా వనం వారి కృష్ణాపురం ఊర చెరువులో దేవస్థానం పాలక మండలి ప్రధాన అర్చకులు బొర్రా వాసుదేవా చార్యులు ఆధ్వర్యంలో ఘనంగా తెప్పోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ పాలకమండలి చైర్మన్ తుళ్ళూరు జీవన్ బాబు,ఆలయ ధర్మకర్త వనం వెంకట నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్లెల అజయ్ దంపతులు, కాకి వీరభద్రం, లంజపల్లి బుచ్చయ్య, గుండపనేని శ్రీనివాస్ రావు, పొదిలి తిరువయ్య, వనం వేంకటేశ్వర రావు మరియు భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ భగవాన్ బిర్సా ముండా జయంతి వేడుకలు





ఆదివాసి హక్కులపై గ్రామసభ..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఆదివాసి హక్కుల తొలి పోరాట యోధుడు– స్వాతంత్ర సమరయోధుడు శ్రీ భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీ కార్యాలయాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయితీ ప్రత్యేక అధికారులు– కార్యదర్శులు బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ముండా జయంతిని పరిష్కరించుకొని పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభను ఏర్పాటుచేసి ఆదివాసి హక్కులు, చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఆయన పోరాట స్ఫూర్తిని కొనియాడారు. అనంతరం స్వతంత్ర సమరయోధులు సీనియర్ సిటిజన్లకు సన్మానం కార్యక్రమం ఏర్పాటు చేసి కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీ కార్యదర్శులు, పలు పార్టీల నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిర్స ముండా 150 వ జయంతి వేడుకలు

### భద్రాచలం ఐటిడిఏ కార్యాలయము నందు ఘనంగా నిర్వహించిన అధికారులు...

### ముఖ్య అతిథులుగా భద్రాచలం, పినపాక, అశ్వరావుపేట ఎమ్మెల్యేలు



**భద్రాచలం, సూర్య (మేజర్‌న్యూస్)** – ఆదివాసుల హక్కుల కోసం బ్రిటిష్ వారితో పోరాడిన వీరుడు బిర్స ముండా అని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో బిర్స ముండా 150వ జయంతి వేడుకలు ఘనముగా నిర్వహించారు. శుక్రవారం భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం నందు నిర్వహించిన బిర్స ముండా జయంతి వేడుకల నేపథ్యంలో భద్రాచలం, పినపాక అశ్వరావుపేట ఎమ్మెల్యేలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్య అతిథిగా హాజరైనారు.. ముందుగా ఆదివాసుల ఆరాధన దైవం గిరిజనుల హక్కుల సాధన కోసం పోరాటాలు చేసిన బిర్ష ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. వారి చేతుల మీదగా జ్యోతి ప్రజ్వలన చేశారు.. అనంతరం, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, పి నపాక ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు ,అశ్వాపురం అశ్వరావుపేట ఎమ్మెల్యే జార ఆదినారాయణ, కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడారు... ఝార్ఖండ్‌లోని కుంటి జిల్లా హులిహత్ గ్రామంలో 1875 నవంబర్ 15న సుగుణ ముండ కర్మిహట్ దంపతులకు జన్మించారు. చాయిబాసాలోని మిషనరీ స్కూల్లో చదువుకోవడానికి క్రైస్తవంలోకి మారాడని, చదువుకుంటూనే అడవి మీద ఆధారపడే ఆదివాసుల హక్కులకై పోరాడారని, అప్పట్లో ఆదివాసి భూములపై బ్రిటిష్ పాలకులు అధిక పన్నులు వసూలు చేసేవారని, చెల్లించని వారి ఆస్తులను లాక్కునేవారని భూములను తిరిగి ఇచ్చేయాలని తెగ పెద్దలతో కలిసి బిర్షా ముండా తెల్లదొరల ఎదుర్కొని ఆదివాసీల హక్కులు సాధనకై పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడన్నారు.. కుంతి, తామర్ భాషీయా, రాంచి ప్రాంతాలను సరిహద్దులుగా చేసుకొని ఆదివాసి హక్కుల కోసం మిలిటెంట్ ఉద్యమాన్ని నడిపాడని, భిర్శయిత్ మతాన్ని స్థాపించి ఆదివాసులు ఆయనను దర్తీలకు దేవుడిగా కొలిచారని, ఆదివాసి ప్రతిఘటన ప్రమాదాన్ని గుర్తించిన బ్రిటిష్ పాలకులు ఆయనను అరెస్ట్ చేసి 1900 జూన్ 6న విష ప్రయోగంతో హతమార్చారని తెలియ చేశారు. బిర్ష ను స్ఫూర్తిగా తీసుకొని నేటి గిరిజన యువత ఆదివాసీల అభివృద్ధి, సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోకుండా అభివృద్ధి లోకి రావాలని వారు సూచించారు.. ఆదివాసి గిరిజనులు సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకుంటూ ప్రకృతి వ్యవసాయంతో పంటలు పండించుకొని ఆరోగ్యంగా జీవిస్తున్నారని అలాగే ఆదివాసి సాంప్రదాయాలు చాలా గొప్పయని వారు కొనియాడారు. అలాగే నేటి గిరిజన విద్యార్థినీ విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొని మన జిల్లాకు ఓరల్ ఛాంపియన్షిప్ సాధించడం చాలా గొప్ప విషయం అని ఈ సందర్భంగా వారిని అభినందించారు.ప్రతి గిరిజన విద్యార్థి ప్రతి క్రీడలలో పాల్గొనాలని, ఆదివాసి గిరిజన గ్రామాలను అభివృద్ధి దిశగా తీసుకు వెళ్లడానికి మన జిల్లాలో అపారమైన పర్యాటక స్థలాలు ఉన్నాయని, త్వరలో ఈ జిల్లాను పర్యాటక జిల్లాగా అభివృద్ధి దిశగా తీసుకువెళ్తామని, సీతారామచంద్ర స్వామి దేవస్థానం కు వచ్చే భక్తులు తప్పనిసరిగా ఈ జిల్లాలో ఉన్న పర్యాటక కేంద్రాలను సందర్శించి వెళ్లడానికి బెండలపాడు తుమ్మలచెరువు దామరతోగు అటుకులపాడు గ్రామాలను పర్యాటక దర్శనీయ స్థలాలుగా గుర్తించామని అలాగే మట్టితో కట్టిన ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. భక్తులు నేరుగా మ్యూజియంను సందర్శించి ఈ గ్రామాలలో బస చేసే విధంగా ఏర్పాటు చేస్తామని, గిరిజన వంటకాలు కూడా వారికి రుచి చూపించి ఈ జిల్లా పేరు ఇతర రాష్ట్రాలలో మారుమోగేలా కృషి చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ జిఎం శంకర్రావు, సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిఆర్ డిఓ విద్యాచందన, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఏవో రాంబాబు, ఏసీఎం ఓ రమణయ్య, జిసిడిఓ అలివేలు మంగతాయారు, డిటిఆర్ వైఎఫ్ ఆర్ లక్ష్మీనారాయణ, డిఎంహెచ్ ఓ భాస్కరు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిర్స ముండా 150వ జయంతి వేడుకలు

**పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్)** – మండల పరిధిలోని కొమరం భీమ్ కార్యాలయంలో జనజాతియ గౌరవ్ దివస్ భభగవాన్ స్వతంత్ర సమరయోధుడు ఆదివాసి గిరిజన విప్లవ వీరుడు బిర్స ముండా 150 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదివాసి సంఘ నాయకులు మాట్లాడుతూ ఆదివాసుల అస్తిత్వం, జీవన స్థితిగతుల కోసం పోరాటం చేసిన గోండు బెబ్బులి, స్వాంతంత్ర్య సమరయోధుడు పోరాట భావాలను రగిలించిన తొలి వ్యక్తి బిర్స ముండా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సోయం సత్యనారాయణ, వాసం రామకృష్ణ, తుర్సం దశరాజ్, అరేం ప్రశాంత్, తాటి పుల్లయ్య, కొమరం జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మంత్రి తుమ్మల పుట్టినరోజు వేడుకలు

### కేక్ కట్‌చేసిన కాంగ్రెస్ జిల్లా నాయకులు వెంకటరెడ్డి





**జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్) –** మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి హాజరై పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ ను కత్తిరించి శుభాకాంక్షలు తెలిపారు. మంగీలాల్ నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు స్వీట్లు పంచి, మంత్రి తుమ్మల నాగేశ్వరావు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంగన్నపాలెం మాజీ ఎంపిటిసి దుద్దుకూరి మధుసూదన్ రావు, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్, జిల్లా సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కొదుమూరి కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు నున్నా రంగారావు, ఏ బ్లాక్ అధ్యక్షులు నున్నా కృష్ణయ్య, కొలిపాక వెంకటేశ్వర్లు, పూర్ణకంటి నాగేశ్వరరావు, ఎడ్లపల్లి చిట్టిబాబు, మండల ఓ బిసి సెల్ అధ్యక్షులు గోపు రామకృష్ణ, మండల సేవాదళ్ అధ్యక్షులు వాంకుడోత్ కిషన్ నాయక్, మహిళా నాయకురాలు గుగూలోత్ ప్రియాంక, అనగంటి లక్ష్మి,రామిశెట్టి నాగేశ్వరరావు, ధరావత్ నాగేశ్వరరావు, గుగూలోత్ రామచంద్రు, రాంబాబు, కేవుల్యా, బాసి, బానోత్ సురేష్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రియదర్శిని ఫ్రెషర్స్ డే వేడుకలు



**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** పట్టణాపరిధిలోని ప్రియదర్శని డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శుక్రవారం కళాశాల స్వాగత వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ వేడుకలు జరిపారు.ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మారిన సెమిస్టర్ విధానానికి అనుగుణంగా విద్యను అభ్యసించి ఉన్నత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అలానే మానవీయ విలువలతో కూడిన విద్యను అభ్యసించి తద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చుఅని విద్యార్థులకు ఉద్బోధించారు,ఈ స్వాగత వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉర్రూతలూ ఊగించాయి. ఈ కార్యక్రంలో జీ–తెలుగు సరిగమప కళాకారులు పాల్గొని విద్యార్దులను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ శ్రీరామనేని చలపతిరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ నవీన్‌పాషా, వైస్ ప్రిన్సిపాల్ రాయల వివేక్, పి.డి కాశిమల్ల రమేష్ డాన్స్ మాస్టర్ ప్రసాద్, విద్యార్థులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.





# ఆర్టీసీ ప్రయాణ సేవలు మరింత మెరుగుపడాలి





**ప్రధాన ప్రాంతాలకు బస్సు సౌకర్యం కల్పించేందుకు కృషి**

**నూతన హంగులతో బస్టాండు నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాం**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం డిపోలో ఇంద్ర ఏసీ బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే**

**కొత్తగూడెంటౌన్, సూర్య (మేజర్‌న్యూస్)** – ఆర్టీసీ ప్రయాణ సేవలు మరింత మెరుగుపడేలా ఆర్టీసీ యాజమాన్యం కృషి చేయాలని, ప్రతి పల్లెకు బస్సు సౌకర్యం కల్పించి ప్రజల ప్రయాణ కష్టాలని తీర్చాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. కొత్తగూడెం డిపో నుంచి హైద్రాబాద్ మియాపూరుకు నూతనంగా ఏర్పాటు చేసిన ఇంద్రా ఏసి బస్సులు శుక్రవారం అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా ఏజెన్సీ గ్రామాలకు ఆర్టీసీ ప్రయాణసేవలను అందించే పరిస్థితి లేదని, ఆదాయాన్ని పరిగణలోకి తీసుకొని బస్సులను రద్దు చేస్తే ప్రజలు ఇబ్బందులకు గురి అవుతారన్నారు. ప్రవేటు బస్సులు, ఇతర ప్రైవేటీ వాహనాల నుంచి ప్రజల దృష్టి మళ్లించి మెరుగైన సేవలు అందించడం ద్వారా ఆర్టీసీ బలోపేతం చేయాలన్నారు. కొత్తగూడెం, పాల్వంచ ప్రాంతాల నుంచి ఇతర నగరాలకు, పట్టణాలకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలనీ, గతంలో రద్దు చేసిన హైదరాబాద్ సర్వీసులను పునరుద్ధరించాలని అధికారులకు సూచించారు. కొత్తగూడెం బస్టాండును నూతన హంగులతో నిర్మించేందుకు సంబంధిత అధికారులకు, మంత్రులకు ప్రతిపాదలను అందించడం జరిగిందని తెలిపారు. ఆర్టీసీని ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సునీత, కంట్రోలర్లు వై నాగేశ్వరరావు, జాకబ్, నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, కందుల భాస్కర్, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, భూక్యా దస్రు, యూసుఫ్, జక్కుల రాములు, నేరెళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత : ఏ ఈ రమేష్..



**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్)** – మండలంలోని 33/11కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ నాచారం నందు మరమ్మత్తులు ఉన్నందున శనివారం ఉదయం 9:00 గంటల నుండి 11:00 గంటల వరకు నాచారం సబ్ స్టేషన్ పరిధిలో గల ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఏ ఈ రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు గమనించి సహకరించాలని కోరారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



**అశ్వాపురం, సూర్య (మేజర్‌న్యూస్)** – అశ్వాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా పాల్గొని మండల పరిధిలో మొండికుంట, మల్లెల మడుగు, గొందిగూడెం, ఆనందాపురం పలు గ్రామాల లబ్ధిదారులకు రూ. 7,50,000 అందచేశారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# టేకులపల్లి మండలంలో ఘనంగా కార్తీక పౌర్ణమి పూజలు





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** –టేకులపల్లి మండలంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్తీకమాసంలో ప్రత్యేకంగా లక్ష్మీదేవికి పూజలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు చేస్తుంటారు. మండల కేంద్రంతోపాటు గ్రామాల్లో మహిళలు లక్ష్మీపూజలు చేశారు. ఇంటి పరిసరాల్లో దీపాలతో అలంకరించారు. అనంతరం చిన్నారులు, యువత బాణసంచా కాల్చారు. రకరకాల బత్తీలను పేల్చి సంబురాలు జరుపుకున్నారు. మండలంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో మంథోజు పవన్ ఆచార్యులు, శ్రీ కోదండ రామాలయంలో శ్రీరంగం అజయ్ సాయి చక్రి, విజయ్ సాయి చక్రి ,బోడు గ్రామంలోని గణపతి సహిత శివాలయంతో పాటు పలు ఆలయంలో కార్తిక దీపోత్సవం వైభవంగా జరిగింది. మహిళలు ఆలయ పూజారుల ఆధ్వర్యంలో దీపాలు వెలిగించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పంచాయతీ కార్యాలయాల్లో గిరిజన గ్రామ సభలు





**గిరిజన హక్కులు చట్టాలపై అవగాహన**

**బిర్సా ముండా జయంతిని పురస్కరించుకొని పలువురికి సన్మానం**

**జూలూరుపాడు, సూర్య (మేజర్‌న్యూస్)** – మండలపరిధిలోని వివిధ గ్రామ పంచాయతీల్లో గిరిజన పిసా గ్రామ సభలను నిర్వహించారు. బిర్సా ముండా భగవాన్ 150వ జయంతిని జరిపారు. ఈ సందర్భంగా భారతీయ అటవీ గిరిజన జాతుల స్వాతంత్ర్య సమరయోధుడు, జానపద నాయకుడు, బిర్సా ముండా సేవలను కొనియాడారు. 19వ శతాబ్దపు చివరి రోజుల్లో బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి ముండా సారథ్యం వహించాడని, 22 ఏళ్ల వయసు లోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించారని, తద్వారా భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా బిర్సా ముండా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన గౌరవార్థం భారత పార్లమెంటులోని సెంట్రల్ హాల్లో ముండా చిత్రపటం ఉందని, జాతీయ గిరిజన నాయకులు భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా నవంబర్ 15 న గిరిజన ఆత్మగౌరవ దినోత్సవంగా జరుపుకోవడం సంతోషకరమని తెలిపారు. పేసా గ్రామసభ ఏర్పాటు చేసి గిరిజన హక్కులు,చట్టాలు అవగాహనా కల్పించారు.అనంతరం గిరిజన గ్రామ పెద్దలను గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సన్మానించారు.గ్రామ పంచాయతీల కార్యదర్శులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు







**ఉపవాసం, దీపారాధనలో పాల్గొన్న మహిళా భక్తులు**

**భక్తులతో పోటెత్తిన శివాలయం, వేణుగోపాల స్వామి ఆలయాలు**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** పవిత్ర కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని పాపకొల్లు ఉమా సోమలింగేశ్వర ఆలయం, కాకర్ల సంతాన వేణుగోపాలస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే మహిళలు ఉపవాస దీక్షలతో ఆలయాల్లో కార్తీక దీపారాధన చేసారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయాల్లో దేవతామూర్తులకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు తెల్లవారుజామున దైవ దర్శనం కొరకు ఆలయాలకు పోటెత్తారు. కాకర్ల సంతాన వేణుగోపాల స్వామి ఆలయానికి మహిళలు, భక్తులు ప్రభ బండ్లతో విచ్చేసి ఆలయ ప్రాంతంలోని నాగ దేవత పుట్టకు పాలు పోసి, పిల్లలకు చెవులు కుట్టించి మొక్కులు తీర్చుకున్నారు.ఆలయాల పరిసర ప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. జూలూరుపాడు శ్రీ సీతారాముల ఆలయం, పడమట నర్సాపురం సీతారామలయాల్లో కార్తీక పౌర్ణమి సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. పలువురు అధికారులు, అనధికారులు దేవతామూర్తులను దర్శించుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తుమ్మల జన్మదిన వేడుకలు



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు జన్మదినాన్ని పునస్కరించుకొని చంద్రుగొండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా భారీ కేకును కట్ చేసి మంత్రికి శుభాకాంక్షలు తెలిపి కార్యకర్తలకు, అభిమానులకు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, తుమ్మలపల్లి సురేష్, నల్లమోతు రమణ, గాదె శివప్రసాద్, ఎస్డి రసూల్, కేశబోయిన నరసింహారావు, ఫజల్ బక్షి, శెట్టిపల్లి కృష్ణయ్య, లక్ష్మణ్, ఎస్.కే ఇమ్రాన్, వసీం, మనోహర్, రుక్మిణి, పాల్గొన్నారు.

## ఇల్లందు టు హైదరాబాద్ ఏసీ బస్సును ఏర్పాటు చేయాలి

### ఏడవ వార్డు కౌన్సిలర్ సామల మాధవి రవితేజ.



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు నియోజకవర్గ కేంద్రమైన ఇల్లెందు నుండి వ్యాపారస్తులు, సింగరేణి అధికారులు కార్మికులు రాజకీయ నాయకులు ఎంతోమంది ఇల్లందు నుండి హైదరాబాద్ కు ఎంతో మంది వెళుంటారని వీరికి కోసం మన కోసం ఏసీ బస్సును ఏర్పాటు చేయించాలని ఇల్లందు ఎమ్మెల్యే కొరం కనకయ్యను ఏడవ వార్డు కౌన్సిలర్ సామల మాధవి రవితేజ కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం ఒక ప్రకటనలో ఆమెమాట్లాడుతూ 130 సంవత్సరాల చరిత్ర తొ బొగ్గు పరిశ్రమకు దక్షిణాది నా పుట్టినిల్లు అయిన ఇల్లెందుకు టిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ కృషితో మినీ బస్సు డిపో ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ నేపథ్యంలో ఇల్లందు టు హైదరాబాదుకు కనీసం రెండు ఏసీ బస్సులు ఏర్పాటు చేస్తే ప్రయాణికులకు ఎమ్మెల్యేగా కోరం గుర్తిండి పోతారని కౌన్సిలర్ శ్యామల మాధవి రవితేజ ఆకాంక్షించారు. రెండు సాధ్యం కాకపోతే కనీసం ఒక ఏసీ బస్సు నైనా ఉదయం పూట ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నట్టుగా ఆమె తెలిపారు.

## ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుక



**ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి ప్రదాత తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో కేక్ కత్తిరించి మంత్రి తుమ్మల కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మారుమూల గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేసిన ఘనత తుమ్మల దే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పర్వతనేని అమర్నాథ్, మాజీ జెడ్పిటిసి జిల్లా కాంగ్రెస్ నాయకులు బత్తుల అంజి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ కరుటూరి కృష్ణ, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ పువ్వల మంగపతి, మాజీ సర్పంచ్ కారం సుధీర్, మాజీ ఉపసర్పంచ్ బాల అప్పారావు,మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి రత్నభూషణం, కొమ్మిరాజు శ్రీనివాస్, షేక్ ఖాదర్ బాబా, శనగపాటి రవి, సురభి రాజేష్, అశ్వరావుపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు పాలకుర్తి సుమిత్,యువజన కాంగ్రెస్ నాయకులు వెల్కం వెంకట్, షేక్ అజీజ్, కవులూరు ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ మండల కార్యదర్శి మిర్యాల అవినాష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పాలకుర్తి రవి, ఎన్ ఎస్ యు ఐ మండలం అధ్యక్షులు గుంటూరు సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా భగవాన్ బిస్రా ముండా జయంతి వేడుకలు





### పేసా చట్టాల ప్రకారమే గ్రామసభ నిర్ణయాలు ఆమోదం

### ఎంపీడీవో బయ్యారపు అశోక్

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–** ఏజెన్సీ చట్టాలను పగడ్బందీగా అమలు చేయడంలో గ్రామ సభల్లో నిర్ణయాల ఆమోదంకు పెసా చెట్టం ప్రకారమే అమలు అవుతున్నాయని ఎంపీడీవో బయ్యారపు అశోక్ అన్నారు. శుక్రవారం భగవాన్ బిస్రా ముండా 150వ జయంతిని పురస్కరించుకొని చంద్రుగొండ మండల వ్యాప్తంగా ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. చంద్రుగొండ గ్రామపంచాయతీలో జరిగిన గ్రామసభ, జయంతి, వేడుకల్లో ఎంపీడీవో బయ్యారపు అశోక్ పాల్గొని భగవాన్ బిస్రా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే పంచాయతీ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటి, గ్రామ సభకు వచ్చిన వారందరితో పెసా చట్టాలు అమలు, వ్యక్తిగత పరిశుభ్రత, ప్రతి ఒక్కరు స్వచ్ఛ భారత్ లో పాల్గొనాలని, నేటి యువత మాదికద్రవ్యాలకు దూరంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు పాటు పడాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. భగవాన్ బిస్రా ముండా జయంతిని పునస్కరించుకొని దేశవ్యాప్తంగా జనజాతీయ గౌరవదీవస్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామపంచాయతీలో గ్రామసభలు నిర్వహించి. గిరిజనుల చట్టాలపై అవగాహన కల్పించి. ప్రభుత్వ పలాలు వారికి అందేలా ప్రణాళికలు రూపొందించడం ఈ గ్రామ సభల ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ సందర్భంగా ఇద్దరు వృద్ధులకు శాలువాలతో సత్కరించారు. అనంతరం గ్రామసభకు వచ్చిన సభ్యులందరూ కలిసి జాతీయ గీతం ఆలపించి గ్రామసభను ముగించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి రాజేందర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలు మాలోత్ బోజ్యా నాయక్, నల్లమోతు రమణ, సయ్యద్ రసూల్, ఫజల్ బక్షి, గాదె శివప్రసాద్, పుల్లయ్య, బుంగ శీను, గ్రామ పెద్దలు పెద్దిని వేణు, ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## మునగ సాగు ద్వారా రైతులకు ఎక్కువ లాభాలు

### కలెక్టర్ జితేష్ వి పాటిల్



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) –** ఆదివాసి గిరిజన గ్రామాలలోని రైతుల పంట పొలాలలో అడవి జంతువుల భారీ నుండి రక్షణ కొరకు కంచె ఏర్పాటు చేసుకోవడానికి పొలాల చుట్టూ వెదురు మొక్కలు నాటుకోవడానికి రైతులకు వెదురు మొక్కలు అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నందున వేదురు మొక్కలు అవసరం ఉన్నదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేస్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం బూర్గంపాడు మండలంలోని కందులపాడు గ్రామంలో ఉన్న నర్సరీని ఆయన సందర్శించారు. నర్సరీలో ఏ విధమైన మొక్కలు పెంచుతున్నారని నర్సరీ ఇంచార్జ్ ను అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన రైతులు సేంద్రియ వ్యవసాయంతో వ్యవసాయం చేసుకోవడమే కాక తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే పంటలు పండించడానికి వారితోపాటు మునగ చెట్లు మరియు ఇతర ఫలాలకు సంబంధించిన చెట్లు వేసుకుని ఆర్థికంగా బలోపేతం కావడానికి వ్యవసాయ అధికారులతో ప్రత్యేక సమావేశాల ద్వారా వారికి అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ముఖ్యంగా మునగ పంటలు సాగు చేసుకోవడానికి అవి పెరిగే వరకు వాటికి రక్షణగా వెదురు మొక్కలను పొలం చుట్టూ కంచెలుగా ఏర్పాటు కొరకు రైతులకు అందించడానికి తప్పనిసరిగా వెదురు మొక్కలు అవసరం ఉన్నదని ఆయన అన్నారు. పది ఎకరాల వెదురు టేకుతో పాటు 16 రకాల అడవి మొక్కలు పెంచుతున్నందున వాటి రక్షణ జాగ్రత్తగా చూసుకోవాలని ఎక్కువ శాతం వెదురు మొక్కలు పెంచే ప్రయత్నం చేయాలని ఆయన అన్నారు. ప్రతిరోజు క్రమం తప్పకుండా నీరు పోయించాలని కలుపు మొక్కలు పెరగకుండా చూడాలని బీట్ ఆఫీసర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యా చందన, నర్సరీ ఇంచార్జ్ బీబీ నాయక్ బీట్ ఆఫీసర్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం భద్రాద్రి జిల్లా3వ మహాసభలు జయప్రదం చేయండి- సీపీఎం



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** డిసెంబర్ 20,21 తేదీల్లో ఇల్లందు లో జరుగు సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ తెలిపారు. శుక్రవారం జరిగిన పార్టీ మండల కమిటీ సమావేశంలోమహాసభల ఆహ్వాన సంఘ గౌరవాధ్యక్షులు గా సీపీఎం రాష్ట్ర నేత పి సోమయ్య, అధ్యక్షులుగా ప్రముఖ వ్యాపారవేత్త ,సింగరేణి మర్చంట్ అసోసియేషన్ నేత జుగల్ కిషోర్ ఖండెల్వాల్,ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్ నబి ల తో పాటు పట్టణ ప్రముఖ డాక్టర్లు, లాయర్లు, విద్యా సంస్థల అధినేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు 167 మంది తో జిల్లా మహాసభల ఆహ్వాన సంఘ కమిటీని ఎన్నుకున్నట్లు ఏజే రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సీపీఎం పార్టీ ఏర్పడ్డ నాటినుండి బొగ్గుగనులకు పుట్టినిల్లయిన ఇల్లందులో జిల్లా పార్టీ మహాసభలు జరుగడమిదే ప్రప్రథమమని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా 23మండలాలు,పట్టణాలకు చెందిన పార్టీ శ్రేణులు వెయ్యి మందికి ఇల్లందు ఆతిథ్యం ఇవ్వడం హర్షనీయమని ఈ మహాసభలలో ప్రజా సమస్యలపై చర్చించి అనేక ప్రజా ఉద్యమాలకు రూపకల్పన, దిశా నిర్దేశం చేయడం జరిగుతుందని ఆయన అన్నారు. ఎర్రజెండాలను ఆదరించిన చరిత్ర ఇల్లందు కొత్తేమీ కాదని ఆయన అన్నారు. ఇల్లందు ప్రజలు, మేధావులు వ్యాపార వాణిజ్య సంస్థలు డాక్టర్లు లాయర్లు విద్యా సంస్థల అధినేతలు, సంఘ సేవకులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు,లౌకిక ప్రజా స్వామ్య వాదులు హార్థికంగా ఆర్థికంగా సీపీఎం పార్టీ కి తోడ్పాటు ను అందించాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశానికి మాదారపు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా అబ్దుల్ నబి, ఆలేటి కిరణ్ కుమార్, ఎస్ కే ఖాదర్, జైబున్నిసా,వాసం రాము,సంధ్య, సుల్తానా పాల్గొన్నారు.

# పూసపల్లి ప్రాజెక్టుతో ఇల్లందుకు మరింత భవిష్యత్తు

సింగరేణి జీఎం జాన్ ఆనంద్



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు పూసపల్లి ప్రాజెక్టు లాండ్ అవుతుంది. బాధ్యత నాది నేనున్నాను. ఈ నెలలో ఫారెస్ట్ క్లియరెన్స్ వస్తుంది. దీంతో ఇల్లందుకు ఏరియాకు మరింత భవిష్యత్తు ఉంటుందని ఇల్లందు సింగరేణి చీఫ్ జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ అన్నారు. శుక్రవారం జె కె సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో వాకర్స్ క్లబ్ సీనియర్ వాకర్స్ టీ న్యూస్ ఛానల్ విలేఖరి చాగర్ల సంతోష్ కుమార్, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయ్ నాగేశ్వరరావు, వాకర్స్ క్లబ్ అధ్యక్షులు దంతాల ఆనంద్ ఆధ్వర్యంలో దిండిగల రాజేందర్, రంగనాథ్ పర్యవేక్షణలో సింగరేణి జీఎం జాన్ ఆనంద్ ను ఘనంగా సన్మానించారు. ఈ నెలచివరన పదవీ విరమణ చేయబోతున్న సింగరేణి జీఎం జాన్ ఆనంద్ ను ఉద్దేశించి పలువురు వాకర్స్ సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ ను వాకర్స్ కు అనుకూలంగా తీర్చిదిద్దిన ఆయన కృషిని, సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా సింగరేణి చీఫ్ జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ మాట్లాడుతూ 40 సంవత్సరాల క్రితం ఇల్లందులో పనిచేశానని అప్పుడు ఇల్లందులో వాకర్స్ కు అనుకూలంగా ఎలాంటి గ్రౌండ్ ఉండేది కాదని, సింగరేణి అన్ని ఏరియాలలో లైట్లు తదితర సౌకర్యాలు ఉండేవని, ఇల్లందులో జనాలు లేరు బావులు మూతపడతాయని పై అధికారులు పేర్కొని అభివృద్ధి పట్ల దృష్టి సారించలేదని తెలిపారు. ఈ క్రమంలో ఇల్లందుకు జీఎం గా నేను వచ్చాక సింగరేణి జెకె గ్రౌండ్స్ లో వాకర్స్ వాకింగ్ చేస్తున్న దృశ్యాన్ని చూసి ఈ సింగరేణి జె కే హై స్కూల్ గ్రౌండ్ ను అభివృద్ధి పరచాలని తీర్చిదిద్దాలని సంకల్పించినట్లు ఆయన తెలిపారు. దీంతో వాకింగ్ చేసుకునేందుకు వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం జరిగిందని, అధికారులను ఇల్లందుకు రప్పించి గతంలో ఉన్న స్టేజిని మార్పుదల చేసినట్లు ఆయన తెలిపారు. చుట్టుపక్కల మొక్కలు నాటించడం జరిగిందని వాకింగ్ చుట్టూతా ఎనిమిది పెద్దపెద్ద విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో చేసిన కొంత అభివృద్ధి జనాల్లోకి వెళ్లిపోవడం ఈ కాస్త అభివృద్ధి చేసినందుకు నా పేరు వాకర్స్ దృష్టిలో కి రావడం నాకెంతో స్పిరిట్ను కలిగించిందని ఈ గ్రౌండ్ను మరింత అభివృద్ధి చేయాలని సంకల్పించినట్లు ఆయన పేర్కొన్నారు. వాకర్సు కోరిన విధంగా స్త్రీలకు,పురుషులకు వేరువేరుగా మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నామని, వాకింగ్ ట్రాక్ చుట్టూత పూల మొక్కలతో గార్డెనింగ్ చేయబోతున్నట్టు ఆయన తెలిపారు. ఇల్లందు బొగ్గు పరిశ్రమ ద్వారా ప్రతినెల 300 కోట్లు లాభం వస్తుందని, త్వరలో పూసపల్లి ప్రాజెక్టు ల్యాండ్ కాబోతుందని, ఈ బాధ్యత నాది అని ఈ నెల చివరన ఫారెస్ట్ క్లియరెన్స్ వస్తుందని దీంతో ఇల్లందుకు, ఇల్లందుఏరియాకు మరింత భవిష్యత్తు ఉంటుందని ఆయన మరోసారి తెలిపారు. నన్ను గుర్తుంచుకొని ఈ విధంగా సన్మానించినందుకు పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ మేనేజర్ అంకుశావళి, వెజిటబుల్ జాని సెట్,సాంబ మహేష్, ఎస్టేట్ ఆఫీసర్ మహేష్, పరుచూరి వెంకటేశ్వర్లు, విశ్వనాథం, ముత్తయ్య, కుమారి, ఆటో వాసు,గోవర్ధన్, సురక్ష చిట్ఫండ్ సూర్యనారాయణ, దాస్యం సురేంద్రబాబు,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి పూజలు... కిటకిటలాడిన దేవాలయాలు



**కరకగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలో కార్తీక పౌర్ణమి పండుగ సందర్భంగా ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నారు. పలు దేవాలయాలు వేకువజాము నుండి భక్తులతో కిటకిటలాడాయి. గంగ స్నానం ఆచరించి దీపాలు వెలిగించి పూజలలో నిమగ్నమయ్యారు. సమత్ బట్టుపల్లి పంచాయతీ పరిధిలోని గట్టు జాతరకు మండల ప్రజానీకం కాక ఇతర ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చారు. రహదారి సౌకర్యం లేనప్పటికీ వివిధ మార్గాల ద్వారా ట్రాక్టర్ల ద్వారా వచ్చి దేవుని దర్శించుకున్నారు. బట్టుపల్లిలోని గుబ్బల మంగమ్మ దేవతను వేకువ జాము నుండి భారీగానే దర్శించుకుని పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల్లో ఉన్న స్థానిక ఆలయాల్లో దీపాలు వెలిగించి పూజలు చేసారు. గ్రామాల్లో కార్తీక మాస శోభ వెల్లివిరుస్తుంది. అధికారులు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై రాజేందర్ భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. వాహనదారులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మిక సమస్యలపై గుర్తింపు సంఘాల నిర్లక్ష్య వైఖరిని ఖండించాలి

టీబీజీకేఎస్ సెంట్రల్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** కార్మిక సమస్యలపై గుర్తింపు సంఘాల నిర్లక్ష్య వైఖరిని ఖండించాలని టీబీజీకేఎస్ సెంట్రల్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం సింగరేణి ప్రాంతంలో గల ఫైవ్ గని ప్రాంతము లో సింగరేణి కార్మికుల సమస్యలపై రాజిరెడ్డి మాట్లాడుతూ సింగరేణి గుర్తింపు సంఘాలు కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నాయన్నారు . ఇప్పటికైనా గుర్తింపు సంఘాలు కార్మిక సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఉద్యమం చేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాబు క్యాంపు మాజీ ఎంపీటీసీ ,టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కుసన వీరభద్రం , టీబీజీకేఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని భక్తులతో కిక్కిరిసిన ఆలయాలు





**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఉన్న వివిధ హిందూ దేవాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి . శుక్రవారం తెల్లవారుజామున భక్తులు నదీ స్థానాలు ఆచరించి కార్తీకదీపం వెలిగించారు అనంతరం శ్రీ సీతారామచంద్ర సమి దేవాలయం వద్ద అర్చకులు తిరునగరి లక్ష్మాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో 365 వత్తులతో కార్తీక దీపాలు వెలిగించారు. అనంతరం గ్రామ కొలిఏలలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వద్ద ఉన్న పుట్టలో మహిళలు పాలు పోసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో అబ్బు జానకమ్మ నరెడ్ల సరిత స్వరూప యాసారపు స్వప్న నరెడ మమత ప్రశాంతి సుధారాణి ఉమాదేవి కందిమల్ల స్వరూప రాజరాజేశ్వరి అనసూర్య సుజాత రశ్మిత రమ సరోజన అలివేలు మందాకిని గొంతు లక్ష్మి ప్రియాంక నాగవేణి ఐశ్వర్య ఝాన్సీ సుప్రియ హైమావతి రమణ తదితరులు పాల్గొన్నారు.

# శేషగిరి నగర్‌లో బిర్సా ముండా జయంతి





**లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని శేషగిరి నగర్ గ్రామపంచాయతీ లో సెక్రటరీ సంజీవిని ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు. దీనిలో భాగంగా స్వర్గీయ బిర్సా ముండా జయంతి సందర్భంగా అతని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బిర్సా సాధించిన హక్కుల గురించి గ్రామ సభకు వచ్చిన వారికి వివరిస్తూ ఆయన ఘనతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిషన్ , మాజీ కో ఆప్షన్ కరిష రత్నకుమారి, ఆశా వర్కర్ దేవి, పంచాయతీ వర్కర్స్ మల్లికార్జున్, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21న జరిగే సిపిఎం 9వ మండల మహా సభను జయప్రదం చేయండి

సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు



**ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )-** ఈనెల 21న మాధారం లో జరిగే సిపిఎం 9వ మండల మహా సభ ను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 21న జరగబోయే ఈ మహా సభలలో మండల వ్యాప్తంగా అనేక పోరాటాలకు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామన్నారు. మండలం లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూమి కూలీ పోరాటాలు నిర్వహించామని పోడు భూముల పోరాటం అనేక మంది జైలు జీవితం గడిపారని సంఘటిత,అసంఘటిత కార్మికులు సమస్యలు పరిష్కరించాలని అనేక ఉద్యమాలు నిర్వహించామన్నారు. మండలంలో భూమి లేని పేదలకు భూమి ఇప్పించిన ఘనత ఎర్ర జెండా కే దక్కుతుందన్నారు. ఆదివాసీ సమస్యల పై దళితుల సామాజిక న్యాయం కోసం అనేక పోరాటాలు ఉద్యమాలు నిర్వహించామన్నారు. ఈ మహా సభలలో భవిష్యత్తులో మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కీలకమైన తీర్మానలు ప్రవేశపెట్టి సమరశీల ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించేందుకు తీర్మానం చేయబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోడియం వెంకటేశ్వర్లు, మాలోతు రావుజా, గొగ్గల ఆదినారాయణ,వూకంటి రవికుమార్, నిమ్మల మధు, కుంజా రాంమూర్తి,గోపగాని లక్ష్మీ నరసయ్య,పాయం అమల,బుగ్గా వెంకటనర్సమ్మ, వర్సా శ్రీరాములు, సున్నం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ అనుచిత వ్యాఖ్యలను ఖండించిన ఐఎన్టీయూసీ



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ లో ఐఎన్టీయూసీ అధినాయకత్వం సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశానుసారం ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ ఏఐటీయూసీ యూనియన్ అధ్యక్షులు గోదావరిఖనిలో చేసిన అనుచిత వ్యాఖ్యలను ఐఎన్టీయూసీ యూనియన్ నాయకత్వం తీవ్రంగా ఖండిస్తుందని, దొంగే, దొంగ దొంగ అనే చందనంగా వారి వ్యాఖ్యలు వారికే చెందేలా ఉన్నాయని విమర్శించారు. ఐఎన్టీయూసీ అధినాయకత్వం యాజమాన్యంతో చర్చలు జరిపి కార్మికులకు రావలసిన సదుపాయాలు, హక్కులు, సాధిస్తుంటే, అలాగే కార్మికులకు అవసరమైన అభివృద్ధి పనులు జరుగుతుంటే చూసి ఓర్వలేక అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీలు తీగల క్రాంతికుమార్, విప్లవ రెడ్డి, ఫిట్ కార్యదర్శులు గోపు కుమార్ స్వామి, చిలక రాజయ్య, ఎండి సత్తార్ పాష, ఈ.మోహన్ రెడ్డి, శనిగరపు కుమార్, కే, నట్రాజ్,ఎన్. రామారావు,గాజే. బాలాజీ, డి.శంకర్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ గోల్కొండ నవీన్, జల్లి.కిరణ్, మురళీకృష్ణ, వెంకటస్వామి, రవీందర్, శ్రీమన్నారాయణ, చందులాల్, అంకుష్, క్రాంతి కుమార్, కే కుమార్, సాంబశివరావు, ఎర్రబల్లి ఈశ్వర్, బాబుదిన్, శ్రీకాంత్ శర్మ, శ్రీహరి, అధర్, లక్పతి, వసంత్ కుమార్, చంద్రశేఖర్, రాజయ్య, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## కొత్తగూడెం రథసారధికి అభినందనలు వెల్లువ - హెచ్ఎంఎస్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం రథసారథి అయినటువంటి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సాలెం రాజు కొత్తగూడెం ఏరియా కార్మికుల శ్రేయస్సు కోసం కార్మికుల సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారు.కంపెనీ ఉత్పత్తి ఉత్పాదకతలో ప్రథమ వరుసలో ఉంచడంలో ప్రముఖ పాత్ర వహించడమే కాకుండా కంపెనీ వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాలకు ఆదర్శంగా నిలవడం ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి అన్నీ తానై అనేక రకాల కార్యక్రమాలు చేపట్టారు.కొత్తగూడెంలో కార్మికుల సంఖ్య కార్మికుల సంఖ్య తగ్గిపోతుంది గనులు మూతపడే స్థితిలో ఉంటే వాటి మార్పు కోసం వివిధ ఏరియాలో నుండి కార్మికులను ఏరియాకు రప్పించడంలో, సత్తుపల్లి జేవిఆర్ ఓసికి వెళ్లే కార్మికుల సౌకర్యార్థం కొత్త బస్సు షెల్టర్ ఏర్పాటు, ఏరియాలో జిఎం ఆఫీసులు నిర్మించడంలో కొత్త కాలనీలో నిర్మించడంలో కొత్తగా వర్క్ షాప్ సిఎస్పి రెస్క్యూస్టేషన్లో ఆధునికరించడంలోఆబ్సెంటిజంఉన్న కార్మికులను కౌన్సెలింగ్ ద్వారా డ్యూటీలకు రప్పించడంలోనూ తనపర భేదాలు లేకుండా పలు రకాల కార్యక్రమాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలు నిర్వహించిన జిఎం ని హెచ్ఎంఎస్ యూనియన్ ఆధ్వర్యంలో అభినందనలు తెలియజేయడం జరిగింది. అదే విధంగా జిఎం ఏరియాలో గల ఇంకా కొన్ని సమస్యలపై దృష్టి సాధించాలని కోరడం జరిగింది.

## బోడులో సహస్ర దీపాలంకరణ మహోత్సవం

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** టేకులపల్లి మండలంలోని బోడు గ్రామంలో శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపాలంకరణ మహోత్సవం నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. ఆలయ కమిటీ మహోత్సవం నిర్వహణకు ఏర్పాట్లు చేసింది.



## ఆదివాసి పాస్టర్స్ క్రైస్తవులంతా ఐక్యతతో ఉండాలి..



### సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొండి భాస్కర్..

**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) –** ఆదివాసి పాస్టర్స్ , క్రైస్తవులంతా కలసికట్టుగా ఐక్యతతో ఉండి ముందుకు నడవాలని ఆదివాసి పాస్టర్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొండి భాస్కర్ అన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గ పరిధిలోని గురువారం పాస్టర్స్ ఐక్యవేదిక సమావేశం పాస్టర్స్ సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కొంద్రు శ్యాంబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు భాస్కర్ మాట్లాడుతూ దేశంలో 29 రాష్ట్రాలు ఉంటే దానిలో పది రాష్ట్రాలు ఆదివాసీలు నివసించే రాష్ట్రాలు ఉన్నాయని భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్న అమాయక ఆదివాసీలపై క్రైస్తవులపై దాడులు జరగటం బాధాకరమన్నారు. భిన్నత్వంలో ఏకత్వంలో అన్ని కులమతాలకు స్వాతంత్రం ఉన్న భారతదేశంలో కొంతమంది మతోన్మాదులు క్రైస్తవులపై దాడులు చేయడం హేయమైన చర్యగా భావిస్తున్నామన్నారు. ఈ క్రమంలోనే దేశంలో



మతకలహాలు సృష్టించి మణిపూర్ లో లా క్రైస్తవులను వేధిస్తున్నారని అన్నారు ఈ దిశలోనే మత స్వాతంత్ర ప్రాథమిక హక్కును ఆర్టికల్ 25, 26, 27, 28 లో పొందుపరిచిన మత స్వేచ్ఛను క్రైస్తవులను,రక్షణ కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నామని అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీ కొంద్రు శ్యాంబాబు మాట్లాడుతూ భారతదేశంలో ఎటువంటి కలహాలు లేకుండా అన్నదమ్ముల జీవిస్తున్న మతస్తులపై చిచ్చుపెట్టి విడుదయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశ స్వతంత్రంలో ఎవరి మతం వారిది ఎవరి కులం వారిదేనని ఎన్ని కుల మతాలు ఉన్నా కుల మతాలకు తావు లేకుండా సోదర భావంతో మెలుగుతున్న వారిని హింసించడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు కురసం నిరీక్షణ రావు , తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా, చత్తీస్ఘడ్ నాయకులు పాల్గొన్నారు.

## మాలమహానాడు ఆధ్వర్యంలో కూరపాటి జన్మదిన వేడుకలు

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** మాలమహానాడు రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఎస్సి రిజర్వేషన్ల వ్యతిరేక పోరాట సమితి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ ఎస్ మధుసూదన్ రావు (చిన్ని ) ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి కూరపాటి రవీందర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ రవీందర్ మాల మహానాడు కు విశేష సేవలందించారాని, భవిష్యతులో ఇలానే అయన సేవలు కొనసాగించాలని ఆకాంక్షించారు.భగవంతుడు ఆయనకు అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని కోరారు.అనంతరం కూరపాటి రవీందర్ ను శాలువాలతో సన్మానించి, మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మాల మహానాడు పట్టణ అధ్యక్షులు శనగ ప్రభాకర్, జిల్లా మహిళా అధ్యక్షురాలు నక్కా సృజన,జిల్లా అధ్యక్షులు,ఎస్ సి రిజర్వేషన్ల వ్యతిరేక పోరాట



సమితి జిల్లా కన్వీనర్ మేరుగు అనసూర్య, జిల్లా ఉపాధ్యక్షులు శనగ పుల్లయ్య, పట్టణ ముఖ్య ప్రచార కార్యదర్శి జి.లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం ఏరియాలో కంపెనీ లెవెల్ కల్చరల్ మీట్ ముగింపు కార్యక్రమం




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం ఏరియాలో 2024-25 సంవత్సరంనకు డబ్ల్యు పిఎస్, జిఏ స్పోర్ట్స్లో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.ఓ.ఏ క్లబ్, రుద్రంపూర్లో సింగరేణి కంపెనీ లెవెల్ కల్చరల్ మీట్ భాగంగా శుక్రవారం కంపెనీ లెవెల్ కల్చరల్ మీట్ ముగింపు కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జిఎం పాల్గొని విజేతలకు బహుమతులను బహూకరించడం జరిగింది.ఈ సందర్భంగా జిఎం సింగరేణి కళాకారులు సాహిత్య పరికరములతో ఆలాపించిన గేయాలను ఆస్వాదించారు. అనంతరం కొత్తగూడెం ఏరియాలోని కళాకారులు వారు కళలను సాధన చేయుటకు ఎటువంటి వసతి కానీ సాహిత్య పరికరములు కానీ లేవని కొత్తగూడెం ఏరియా జిఎంకి వాటిని సమకూర్చాలని అభ్యర్థించడం జరిగింది. అందుకు సాలంకూలంగా స్పందించిన జిఎం వారి అభ్యర్ధన మేరకు కొత్తగూడెం ఏరియాలోని ఉద్యోగ కళాకారులకు ఖాళీగా ఉన్న ఏదైనా క్వాటర్స్ ను వారికి అలాట్మెంట్ చేయవలసిందిగా సంబంధిత అధికారులకు సూచించడం జరిగింది. అలాగే సాహిత్య పరికరాలను కొనుటకు కూడా పై అధికారులతో చర్చిస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ కళలను ప్రదర్శించి గెలుపొందిన కళాకారులను స్ఫూర్తిగా తీసుకొని గెలుపొందని కళాకారులు, వారు వచ్చే సంవత్సరంలో అధిక ఉత్సాహంతో కళలను ప్రదర్శించి పాల్గొని గెలుపొందాలని తెలియజేశారు. కంపెనీ లెవెల్ కల్చరల్ మీట్ లో కొత్తగూడెం, కార్పొరేట్ కళాకారులు ఫోక్ సాంగ్, హ్యూమర్ స్కిట్, భరతనాట్యంలలో మొదటి బహుమతి పొందడం జరిగింది అలాగే కూచిపూడి లో ద్వితీయ బహుమతి పొందడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం జి.వి.కోటిరెడ్డి, డీజీఎం (పర్సనల్) బి.శివ కేశవరావు, కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జై గట్టయ్య, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సీఎంఓఏఐ జనరల్ సెక్రెటరీ ఎ. ఉపేంద్ర బాబు, హానర్బుల్ సెక్రెటరీ ఎం.శ్రావణ్ కుమార్, డీజీఎం (ఐఈడి) ఎన్ యోహాన్ జడ్జెస్ ఎన్.సి.హెచ్ ఆచార్య, ఉషా మాధవి, శాంతి శ్రీ, కొత్తగూడెం ఏరియా స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ జే.రాంబాబు, స్పోర్ట్స్ సూపర్వైజర్ పాస్ నైట్, జనరల్ కెప్టెన్ కె.నాగమోహన్, స్పోర్ట్స్ మెంబర్ సిహెచ్ సాగర్, అలాగే ఇతర ఏరియా స్పోర్ట్స్ సూపర్వైజర్స్, ఇతర కళాకారులు పాల్గొన్నారు.



# బిర్సా' స్ఫూర్తితో గిరిజనాభివృద్ధికై పోరాడుదాం

**సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము**




**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** బిర్సా' స్ఫూర్తితో గిరిజనాభివృద్ధి కై పోరాడాలని సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము పిలుపునిచ్చారు. శుక్రవారం ఆదివాసీ స్వాతం త్ర్య సమర యోధుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా అయన నివాళులర్పించి మాట్లాడారు. 1875 నవంబర్ 15న జన్మించిన ఆయన బతికింది 25 సంవత్స రాలే అయినా కానీ నాటి ఆంగ్లేయుల పాలనలో ఆదివాసీలకు జరిగిన అన్యాయాలపై చైతన్యం రగిల్చి, పోరాటానికి నాయకత్వం వహించి ఆ క్రమంలో అసువులు బాశాడన్నారు. ఈనాటి జార?ండ్ ప్రాంతం వేదికగా పోరాటం చేసిన ఆయన స్ఫూర్తి, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకమన్నది గుర్తించి ఆ మహనీయుని చిత్రపటాన్ని పార్లమెంటు ప్రాంగణంలో నిలిపి దేశం గౌరవించిందన్నారుఈ. ఆ స్ఫూర్తిని కొనసాగిస్తూ సమాజంలో అత్యంత వెనుకబడి ఉన్న గిరిజనుల అభివృద్ధికి, తద్వారా వారి స్వాభిమానం కాపాడడానికి, పెంపొందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరంకితం కావాల్సి ఉందన్నారు. గిరిజనులు జీవిక కోసం ఆధారపడేవి భూమి, అడవి, ప్రభుత్వ ఉద్యోగాలు. ఇందులో భూమి కలిగిన వాళ్ళు తక్కుని, కూలి పనులపై ఆధారపడిన వారే తొంభై శాతం మంది ఉన్నారన్నారు. ఉన్న అడవిపై అధికారం లేదని, ఫల సాయం సేకరణలో ఆంక్షలు ఎక్కువని, ఉద్యోగాలు తగ్గుతూ, నిరుద్యోగం పెరుగుతూ వస్తోందన్నారు. ఈ మూడు విషయాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టవలసిన అవసరం ఉందన్నారు. అభివృద్ధి కోసం ఆయా ప్రాంతాల్లో రోడ్లు, మౌలిక వసతుల కల్పన, నాణ్యమైన విద్య, అందుబాటులో వైద్యం, ఆహార భద్రత కల్పించడం ముఖ్య భూమిక పోషిస్తాయన్నారు. ఆదివాసీ ఆత్మ గౌరవం, అభివృద్ధి తద్వారా దేశ ప్రగతి సాధ్యమౌతుందని, ఆ దిశగా ప్రభుత్వాలు ముందుండి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

# ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్ ఫీజుల దోపిడీపై ఉద్యమం

**కె.ఎస్ ప్రదీప్, వాంకుడోత్ అజయ్**




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్స్ దోపిడి అడ్డు అదుపూ లేకుండా, తారాస్థాయికి చేరిందని ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ (పి.వై.ఎల్) రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.ఎస్ ప్రదీప్ వాంకుడోత్ అజయ్అన్నారు. శుక్రవారం పి.వై.యల్ ముఖ్యుల సమావేశం కొత్తగూడెం సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ ప్రజాపందా కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పిటల్ ఫీజుల దోపిడి మూలంగా 3 నుండి 4 శాతం ప్రజలు పేదలుగా మారుతున్నారని జాతీయ కుటుంబ ఆరోగ్య సంస్థ సర్వేలో తెలిపిందన్నారు. అయినా పాలకులకు ఏమి పట్టడం లేదన్నారు.ప్రభుత్వ హాస్పిటల్స్ లో మెరుగైన వైద్యం అందక పోవడంతో ప్రజలు తప్పని పరిస్థితిలో ప్రైవేట్ హాస్పిటల్స్ ను ఆశ్రయిస్తున్నారని వారు అన్నారు. దీనిని ఆసరాగా చేసుకున్న హాస్పిటల్స్ ఇష్టారాజ్యంగా ఫీజుల దోపిడీకి పాల్పడుతున్నారన్నారు. టెస్టుల పేరుతో, మందుల పేరుతో లక్షల రూపాయల బిల్లులు వేస్తున్నారని, అలాగే హెల్త్ ఇన్స్యూరెన్స్ లో అవకతవకలు జరుగుతున్నాయని దీనిపై ప్రభుత్వం విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని అన్నారు. డయాగ్నొస్టిక్ సెంటర్లపై ప్రభుత్వ నియంత్రణ ఉండాలని కోరారు. ప్రభుత్వ హాస్పిటల్స్ ను బలోపేతం చేయాలని కోరారు. ఈ దోపిడీని అరికట్టేందుకు పి.వై.ఎల్, పి.ఓ.డబ్ల్యు రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా ఉద్యమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ జిల్లా అధ్యక్షులు ధారావత్ దేవా, జిలానాయకులు అర్జున్ రావు, పాల్గొన్నారు.

# ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు





**కార్యదర్శి షర్మిల పిస మొబిలైజర్ పద్మ**

**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని గౌతమ్ పూర్ గ్రామపంచాయతీ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చుంచుపల్లి మండల ఎంపీ ఓ సత్యనారాయణ సూచనలతో సెక్రటరీ షర్మిల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సెక్రటరీ షర్మిల అధ్యక్షతన పీసా యాక్ట్ పంచాయతీ ఎక్స్టెన్షన్ టు షెడ్యూల్ ఏరియా పిసా మొబిలైజర్ పద్మ అమరజీవి ఆటవి జాతుల స్వతంత్ర సమరయోధుడు బిర్సా ముండా జయంతి సందర్భంగా అతని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించింది. ఈ సందర్భంగా బిర్సా సాధించిన హక్కుల గురించి గ్రామ సభకు వచ్చిన వారికి వివరిస్తూ బిర్సా ముండా (1875 –1900) బిర్సా భగవాన్ భారతీయ అటవీ జాతుల స్వతంత్ర సమరయోధుడు జానపద నాయకుడు ఇతడు ముండా జాతికి చెందినవాడని తెలిపారు. 19 వ శతాబ్దపు చివరి రోజుల్లో నేటి బీహార్, జార?ండ్ అటవీ ప్రాంతాల్లో బ్రిటిష్ కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడు, 22 ఏళ్ల వయసు 1897 లోనే బ్రిటిష్ ర్ల పై యుద్ధం ప్రకటించాడని, తద్వారా భారత స్వతంత్రోద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా నిలిచిపోయాడన్నారు. ఇతడి గౌరవార్థం భారత పార్లమెంటు లోని సెంట్రల్ హాల్లో ఈయన చిత్రపటం ఉందని ఈ విధంగా సత్కరించబడిన ఏకైక జాతుల నాయకుడు బిర్సా ముండా అని కొనియాడారు. అనంతరం స్వచ్ఛమైన భారతదేశం కోసం గౌతమ్ పూర్ గ్రామపంచాయతీ సెక్రటరీ షర్మిల ప్రతిజ్ఞ చేయడం జరిగినది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆదివాసి బిడ్డలను సన్మానించారు. ఈ సందర్భంగా పంచాయతీ ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దొంతర బోయిన శ్రీనివాస్, తెలంగాణ క్రాంతి, ఇబ్రహీం, మాజీ వార్డు నెంబర్ కాంతమ్మ, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, అంగన్వాడీలు, గ్రామ పెద్దలు , ఆశా వర్కర్ , పంచాయతీ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పురుగుమందు తాగి వ్యక్తి ఆత్మహత్య



**టేకులపల్లి, సూర్య( మేజర్ న్యూస్) –** పురుగుమందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం మండల కేంద్రంలో జరిగింది. టేకులపల్లి ఎస్సై పోగుల సురేష్ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. కెసిఆర్ కాలనీకి చెందిన గుగులోతు చందు (35) గత రెండు సంవత్సరాల నుండి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నం కు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుని తండ్రి సామ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతునికి భార్య అరుణతో పాటు పిల్లలు ఉన్నారు.

## భగవాన్ బీర్సా ముండా స్ఫూర్తి తో ఉద్యమాలు కొనసాగిస్తాం..

**తుడుందెబ్బ ఆధ్వర్యంలో ఘనంగా ఆదివాసీ యోధుడు బీర్సా ముండా జయంతి వేడుకలు...**



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** ఆదివాసీ హక్కుల పోరాట సమితి ( తుడుందెబ్బ )ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా కేంద్రం లో 150 వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సనప కోటేశ్వర రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ రోజు ఆదివాసీ యోధుడు భగవాన్ బీర్సా ముండా 150 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. బీర్సా ముండా తన పోరాటాన్ని ప్రకృతిని పరిరక్షించాల్సిన అవసరాన్ని ,పర్యావరణ పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని ,పర్యావరణాన్ని పరిరక్షించేందుకు పోరాట స్ఫూర్తి తో కొనసాగించాలని ఆయన చరిత్రను తెలియ పరిచేందుకు గాను 2021 ,జన జాతీయ దివాస్ గా నవంబర్ 15 న బీర్సా ముండా జయంతిని ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఈ రోజు ప్రతి గ్రామ పంచాయతిలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించట జరిగిందని ఈ గ్రామ సభలో అటవీ హక్కుల చట్టం, పైసా చటం,1/70 చట్టాల పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. ఆదివాసీ తెగకు చెందిన భగవాన్ బీర్సా ముండా తన పోరాటం సంస్కృతి సంప్రదాయం తో హక్కులు చట్టాలను కాపాడుకోవడం కోసం బ్రిటీష్ అధికారులపై తిరుగుబాటు తో పోరాటం కొనసాగించారు. స్థానిక గ్రామాలను ఏకం చేసి తన పోరాటాన్ని బ్రిటిష్ అధికారుల పై మొట్ట మొదట సరిగా పోరాటం చేసిన వ్యక్తి అని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకపోవటానికి ఆదివాసీ యువత బీర్సా ముండా స్ఫూర్తి తో ఉద్యం కొనసాగించాలని ఆదివాసీలు తమ హక్కులు చట్టాలను సాదించుకోవటం కోసం ముందు ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ కొత్తగూడెం డివిజన్ అధ్యక్షులు పాయం లక్ష్మినర్సు ఉపాధ్యక్షులు బడిసా మోహన్,చుంచుపల్లి మండల అధ్యక్షులు కోరేం కృష్ణ ,వట్టం కార్తీక్, బడిశ మహేష్, కుర్సం లక్ష్మినర్సు , ఈసల దేవేందర్,పడిగా రాఘవ,కర్సం కుమార్,గొప్ప నాగేశ్వర రావు,తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ విద్యార్థులకు టోఫెల్, జీఆర్ఈ, ఐల్ ట్స్ లోఉచిత శిక్షణ

**మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా**



కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడి సర్కిల్ హైదరాబాద్ వారు విదేశాలలో ఉన్నత విద్యలను అభ్యసించడానికి నిర్వహించే టోఫెల్, జీఆర్ఈ , ఐల్ ట్స్ పరీక్షలకు అందిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తాము అభ్యసించిన దృవీకరణ జిరాక్స్ పత్రాలు, ఆధార్ కార్డు, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో ఈ నెల 30వ తేదీ లోపు తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ 3వ అంతస్తు, జామియా నిజామియ కాంప్లెక్స్, గన్ ఫౌండ్రి ఆబిడ్స్, హైదరాబాద్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ అవకాశాన్ని మైనారిటీ వర్గాలకు చెందిన ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, జైన్, బౌద్ధ, పార్సీలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇతర సమాచారం కొరకు 8520860785, 040 –23236112 అనే నంబర్లకు సంప్రదించాలని కోరారు.

# మొదటి అర్ధ భాగంలో సింగరేణి అదుర్స్





**గతేడాదితో పోల్చితే వెయ్యి కోట్ల కన్నా ఎక్కువ స్థూల లాభం, 36 శాతం వృద్ధి**

**ఆర్థిక క్రమశిక్షణతో పెరిగిన లాభాలు**

**స్వయంగా అన్ని శాఖల పనితీరును సమీక్షిస్తున్న సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్**

**మంచి స్ఫూర్తినిచ్చిన అవగాహన సదస్సులు**

**అత్యధిక లాభాల వాటా, దీపావళి బోనస్ లతో కొత్త ఉత్సాహంలో కార్మికులు**

**వార్షిక లక్ష్య సాధన దిశగా వడివడిగా ముందుకు**

**కొత్తగూడెం సింగరేణి, సూర్య( మేజర్ న్యూస్) –** తీవ్ర వర్ష ప్రభావాన్ని అధిగమిస్తూ, తన వినియోగదారులకు తగినంత బొగ్గును సరఫరా చేస్తూ సింగరేణి సంస్థ గడచిన ఏడు నెలల కాలంలో గతేడాదితో పోల్చితే వెయ్యి కోట్ల కన్నా ఎక్కువ లాభం గడించి ముందుకు దూసుకుపోతోంది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధ భాగంలో భారీ వర్షాల కారణంగా బొగ్గు ఉత్పత్తి కి కొన్ని అవాంతరాలు ఏర్పడినప్పటికీ.. వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత ఇప్పుడు మళ్లీ ఉత్పత్తి రథం వేగంగా కదులుతోంది. సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ ప్రతిరోజు అన్ని ఏరియాలతో ఉత్పత్తి పై ప్రత్యేకంగా సమీక్షిస్తూ, అవాంతరాలను అధిగమించేందుకు రోజువారీగా దిశా నిర్దేశం చేస్తూ లక్ష్యాల సాధన దిశగా అన్ని శాఖలను సమాయత్తం చేస్తున్నారు. ఫలితంగా బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపులో గణనీయమైన వృద్ధి కనిపిస్తోంది. ఇదే ఒరవడిని కొనసాగిస్తూ వార్షిక ఉత్పత్తి లక్ష్యం 720 లక్షల టన్నులను సాధించాలని సింగరేణి వ్యాప్త అధికార యంత్రాంగం సమాయత్తమై పనిచేస్తుంది.దీంతో ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు బొగ్గు అమ్మకం ద్వారా రూ.17151 కోట్లు, విద్యుత్ అమ్మకాల ద్వారా రూ.2286 కోట్ల టర్నోవర్ ను నమోదు చేసింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి అక్టోబరు వరకు బొగ్గు, థర్మల్ విద్యుత్ అమ్మకాల ద్వారా పన్ను చెల్లింపునకు ముందు రూ.4 వేల కోట్ల స్థూల లాభాన్ని కంపెనీ ఆర్జించింది. గతేడాది ఇదే సమయానికి ఆర్జించిన రూ.2932 కోట్ల మీద ఇది 1072 కోట్లు అదనం కావడం విశేషం. మొత్తమ్మీద గతేడాదితో పోల్చితే స్థూల లాభంపై 36 శాతం వృద్ధి నమోదైంది.

**– ఆత్మ విశ్వాసం, ఉత్సాహం నింపిన ప్రభుత్వ ప్రోత్సాహం**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఇటీవలనే సింగరేణి చరిత్రలోనే అత్యధిక లాభాల వాటా రూ 796 కోట్ల ను ప్రకటించి చెల్లించేలా ఆదేశాలివ్వడం, అలాగే దీపావళి బోనస్ రూ 358 కోట్ల చెల్లింపుతో పాటు కార్మికుల రక్షణకు సింగరేణి ప్రత్యేక చొరవ చూపడం కూడా వారిలో కార్మిక శ్రేణుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం సహకారం, దిశా నిర్దేశంతో కంపెనీ కల్పించిన కోటి రూపాయల ప్రమాద బీమా వారిలో ధీమాను పెంచుతోంది. అలాగే కొత్తగూడెం ఏరియాలోని వీకే ఓసీ, ఇల్లందు ఏరియాలోని జేకే ఓసీలకు అటవీ అనుమతులు లభించడం సంస్థ భవిష్యత్తు భరోసానిచ్చాయి.గతంలో ఎవరూ నిర్వహించని విధంగా సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని గనుల రక్షణ కమిటీలు, పిట్ కమిటీలు, వర్క్ ఇన్స్పెక్టర్ల లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఏక కాలంలో 40 గనులకు సంబంధించిన 1500 మంది సూపర్వైజరీ సిబ్బందిని ఉద్దేశిస్తూ.. ఉత్పత్తి కన్నా రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కార్మికులు, సూపర్వైజర్లు ఇచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకున్నారు. ఈ సమావేశం కూడా కార్మికుల్లో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపిందని పేర్కొనవచ్చు. అలాగే సంస్థ ఛైర్మన్ స్వయంగా ఏరియాల్లోని వివిధ గనులను తనిఖీ చేస్తూ సంక్షేమంపై దృష్టిసారించడంతో మంచి ఫలితాలు వస్తున్నాయి. కంపెనీ తీసుకుంటున్న ఆర్థిక క్రమశిక్షణ చర్యలు, భూ గర్భ గనుల్లో నష్టాలపై ఉద్యోగులకు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి.అంతేకాక కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు ఖాళీగా ఉన్న సూపర్వైజర్లు మరియు ఇతర అధికారుల పోస్టుల భర్తీకి ఛైర్మన్ తక్షణ చర్యలు తీసుకున్నారు. రెండు ఉద్యోగ నోటిఫికేషన్లకు సంబంధించి మొత్తం 599 మంది కొత్త ఉద్యోగులను ఈ నెలలో నియమించబోతున్నారు. తద్వారా ప్రతి గనిలో ఖాళీగా ఉన్న సూపర్వైజర్లు, అధికారులు, క్లర్కులు వంటి పోస్టుల్లో కొత్త ఉద్యోగులు చేరనున్నారు.

**–వాస్తవాలు గ్రహించి ఉత్సాహంగా కదులుతున్న సింగరేణీయులు**

ఇది ఇలా ఉండగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సూచన మేరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు డిపార్ట్మెంట్లలో ఉజ్వల సింగరేణి, ఉద్యోగుల పాత్ర కార్యక్రమాన్ని నిర్వహించి ఉత్పత్తి, ఉత్పాదకత, కార్మికుల బాధ్యత అనే అంశం పైన ప్రత్యేక సమావేశాలు, సామూహిక విందు కార్యక్రమాలను ఇటీవల నిర్వహించడం జరిగింది. ఇందులో ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడంపై, యంత్రాల వినియోగాన్ని పెంచడంపై పూర్తి అవగాహన కలిగించారు. దీంతో అన్ని ఏరియాల్లోనూ కంపెనీ యంత్రాల వినియోగాన్ని 14 గంటల నుంచి 20 గంటల వరకు పెంచేలా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా మణుగూరు, రామగుండం-1, ఇల్లందు, కొత్తగూడెం, ఆర్జీ-3, తదితర ఏరియాల్లో ప్రొడక్షన్ డే నిర్వహిస్తూ యంత్రాల వినియోగాన్ని 20 గంటల వరకు పెంచగలిగారు. వర్షాకాలంలో రోజుకు లక్ష టన్నులకు పడిపోయిన ఉత్పత్తి పుంజుకుని ఇప్పుడు 2.2 లక్షల టన్నులకు చేరుకుంటోంది. రానున్న రోజుల్లో ఇది మరింత పెరగనుంది.మొత్తమ్మీద కష్టించి పని చేస్తేనే కంపెనీ మనుగడ ఉంటుందని, కంపెనీ ఉంటేనే తమకు మనుగడ ఉంటుందన్న విషయాన్ని కార్మికుల్లోకి తీసుకెళ్లగలిగారు. దీంతో ఉత్పత్తి ప్రక్రియలో ఉద్యోగులు అంకితభావంతో పని చేస్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలిన 5 నెలల కాలంలో నిర్దేశిత లక్ష్యాలను సాధించేలా ముందుకు సాగుతున్నారు. ఫలితంగా కంపెనీ గతేడాది కన్నా ఎక్కువ అత్యధిక ఉత్పత్తి, లాభాల దిశగా దూసుకెళ్తోంది.

# మంచినీటి సమస్యను పరిష్కరించండి

**అధికారులకు కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి**



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు కూలీ లైన్ బజాజ్ ఎలక్ట్రానిక్స్ లైన్ లో కిన్నెరసాని పైపులైన్ కరెంటు పోలు ప్రక్కనే పగిలిపోవడం జరిగింది. అదేవిధంగా రామకృష్ణ హాస్పిటల్ లైన్ లో పబ్లిక్ ట్యాప్ గుర్తు తెలియని వాహనం తగిలి పంపు పూర్తిగా విరిగిపోవడం జరిగింది. దీంతో వార్డు కౌన్సిలర్ వై. శ్రీనివాస్ రెడ్డి విషయాన్ని తెలుసుకొని ఇటు మునిసిపల్ అటు కరెంటు అధికారులుకు సమస్యను వివరించి వారిని పిలిపించి మరమ్మత్తులు చేపించి కొత్త పైపులైను పంపు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కెనరసాని మంచినీళ్లు పైపులైన్ల మరమ్మత్తులు పేరుతో వారానికి ఒకసారి అది కూడా అర్ధరాత్రి పూట నీళ్లు విడవడం వల్ల ప్రజలు మంచినీళ్లు దొరక్క నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు.కొత్తగూడెం ప్రజలకుమంచినీళ్లు ఇబ్బంది లేకుండా ప్రతిరోజు టైం ప్రకారం గా నీళ్లు ఇచ్చే విధంగా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. 23వ,వార్డులో మంచినీటి సమస్య పరిష్కారానికి మరో రెండు పవర్ బోర్లు మంజూరు చేసి మంచినీటి సమస్యను పరిష్కరించాలని అధికారులను కోరారు.సమస్యలు చెప్పగానే వెంటనే స్పందించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిరంతరం వార్డు అభివృద్ధి ప్రజల సమస్యల పరిష్కారంకోసం పనిచేస్తున్న కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డిని వార్డు పెద్దలు అభినందించారు.

# నిరుపేద ముస్లింలకు ఇ.డబ్ల్యూ.ఎస్ సర్టిఫికెట్లు ఇవ్వాలి

**ఖాజా గౌస్ మోయినుద్దీన్.**

**ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతిపత్రం అందజేత**



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** రాష్ట్రంలో ఉన్న అర్హత కలిగిన నిరుపేద ముస్లింలకు (ఇ.డబ్ల్యు. ఎస్ ) ఎకనామికల్లి వీకర్ సెక్షన్స్ ధ్రువ పత్రాలు ఇవ్వాలని కామ్ గార్, కరం చారి,కాంగ్రెస్ (కేకేసి) రాష్ట్ర వైస్ చైర్మన్ ఖాజా గౌస్ మొహినుద్దీన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కొరారు. ఈ సందర్భంగా ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసిన ముస్లిం పెద్దలు ఖాజా గౌస్ మొహనుద్దీన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసి ముస్లిం విద్యార్థుల సమస్యలను వివరించారు. ముస్లింనిరుపేద విద్యార్థులకు బీసీ-ఇ ధ్రువ పత్రములు ఇచ్చేవారని ఈ ధ్రువ పత్రములు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఉపయోగపడేవని ఐఐటి, జేఈ,సెంటర్ గవర్నమెంట్ ఉద్యోగాలకు పై చదువులకు పనికిరాకుండా పోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఉన్నప్పుడు తాసిల్దార్లకు తన ఉత్తర్వుల ద్వారా నిరుపేద ముస్లిం విద్యార్థులకు (ఇ.డబ్ల్యూ.ఎస్) ఎకనామి కల్లి వీకర్ సెక్షన్ అని ధ్రువ పత్రములు ఇచ్చేవారిని దీంతో ముస్లిం విద్యార్థులు పై చదువులకు,ఉద్యోగాల నిమిత్తం సెంటర్ పరీక్షలకు దరఖాస్తు చేసుకునే వాళ్ళని ఈడబ్ల్యూఎస్ ధ్రువపత్రంల ద్వారా 10 శాతం రిజర్వేషన్ ఉండేదని ఆయన ఎమ్మెల్యేకు వివరించారు. ఇల్లందు ఎమ్మార్వో కోటా రవికుమార్ నిరుపేద ముస్లిం విద్యార్థులకు ఇ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని తెలిపారు. రాష్ట్రంలో ఉన్న పటాన్లకు సయ్యదలకు సంవత్సరానికి 8 లక్షల ఇన్కమ్ కలిగి ఉన్న వారికి రాష్ట్రంలో ఈ డబ్ల్యూ ఎస్ ధ్రువ పత్రములు స్థానిక ఎమ్మార్వోలు జారీ చేస్తున్నారని, మహమ్మద్, షేక్ కులముల వారికి ఈ.డబ్ల్యూ. ఎస్. ధ్రువ పత్రములు ఇవ్వడం లేదని దీంతో కేంద్ర ప్రభుత్వంలో ఉన్న అవకాశాలను పొందలేకపోతున్నారని, ఉద్యోగాలకు చదువులకు బిసి ఇ దృవపత్రం ఉన్నవారు వెళ్లలేకపో తున్నారని, పటాన్, సయ్యద్ కులం ల వారికి ఈ డబ్ల్యూ ఎస్ ధ్రువ పత్రములు ఇచ్చిన విధంగానే మహమ్మద్, షేక్, కులముల విద్యార్థులకు సైతం ఇ.డబ్ల్యూ.ఎస్ ధ్రువ పత్రములు మంజూరు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వ మంత్రులకు ముస్లిం విద్యార్థుల సమస్యలను వివరించి కలెక్టర్తో మాట్లాడి నిరుపేద ముస్లిం విద్యార్థులకు (ఇ.డబ్ల్యూ.ఎస్) ఎకనామికల్లీ వీకర్ సెక్షన్స్ ధ్రువపత్రంలు మంజూరు చేసే విధంగా కృషి చేయాలని ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్యను ముస్లిం పెద్దలు కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ ఇల్లందు టౌన్ ప్రెసిడెంట్ మహమ్మద్ అక్తర్,పట్టణ సీనియర్ నాయకులు ఎండి.నయీమ్ పాషా, నాయకులు పాల్గొన్నారు.

# కార్తీక పౌర్ణమి సందడి...శివాలయాలకు పోటెత్తిన భక్తులు

- పుణ్య స్నానాలు ఆచరించి, భక్తిశ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు
- శివన్నామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు
- పౌర్ణమి రోజున పోటెత్తిన భక్తులు

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):





మహాశివరాత్రి తర్వాత శివునికి అత్యంత ప్రీతికరమైన రోజు కార్తీక మాసం. హిందువులు అత్యంత పవిత్ర కార్తీకమాసంలోని పౌర్ణమి తిథి కావడంతో శుక్రవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా మండల కేంద్రమైన బోనకల్ తో పాటు ముష్టికుంట్ల, రావినూతల, చొప్పకట్లపాలెం, చిరునోముల, కలకోట, లక్ష్మీపురం, గోవిందాపురం ఎల్, పలు గ్రామాల్లో శివాలయాలు భక్తుల రాకతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుండే భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి ఆలయాలకు చేరుకుని ఆలయ సన్నిధిలో పెద్ద ఎత్తున కార్తీక దీపాలు వెలిగించి దీపోత్సవం చేశారు. అభిషేకాలు, కుంకుమార్చన పూజలు జరిపి ఉసిరి చెట్టు కింద ముగ్గులు వేసి దీపాలు వెలిగించి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్వతీ పరమేశ్వరులకు భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. శివ నామస్మరణతో మహిళలు, యువతులు 365 ఒత్తులతో దీపాలు వెలిగించారు. కార్తీక దీపాలు వెలిగించి భక్తులు తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. దీపోత్సవంతో దేవాలయాల ప్రాంగణాలు కళకళలాడాయి. దీపాల కాంతులతో కార్తీక శోభ సంతరించుకుంది. భక్తులకు ఆలయ అర్చకులు వేదమంత్రోత్సవాలతో, అభిషేకం, విశేష పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. శివ స్వాములు, అయ్యప్ప స్వాములు కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని ఆలయాల్లో శివపార్వతులకు ప్రత్యేక పూజలు చేశారు. శివునికి దీపారాధన జరిపితే పుణ్యం లభిస్తుందని భక్తులు తెలిపారు. శివాలయాలలో 365 వత్తులు వెలిగిస్తే పుణ్యం దక్కుతుందని భక్తులనమ్మకం. శివ నామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. అధిక సంఖ్యలో భక్తులుతరలి రావడంతో ఆలయాలు పోటెత్తాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటీలు సౌకర్యాలు కల్పించారు.

## శాంతి నిలయంలో ఘనంగా ఆవునూరి కాళహస్తి జన్మదిన వేడుకలు



వైరాసూర్యమేజర్ న్యూస్:ు-



మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వ ర్యంలో మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిల యం నందు మధిర వాస్తవ్య లు ఆవునూరి కాళహస్తి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి నిలయంలోని అనాథ దివ్యాంగులకు అన్నదానం నిర్వహించారు. పండ్లు, స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత మాట్లాడుతూ జీవితం చాలా చిన్నదని, ఉన్నంతకాలం సమాజం పట్ల బాధ్యత, సేవా గుణం, మానవత్వంతో జీవించడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. అనంతరం శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ బిజిలీ మాట్లాడుతూ మధిరలో ఉంటున్న ఆవునూరి కాళహస్తి తన పుట్టినరోజు వేడుకలను శాంతి నిలయం నందు జరుపుకోవడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరు మానవత్వంతో ఆలోచించి శాంతి నిలయంలో ఉన్న ధివ్యంగులకు చేయుత అందించాలని కోరారు. శాంతి నిలయంలో నిరంతరం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మార్పు స్వచ్ఛంద సంస్థను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్పు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గుడిమెట్ల రజిత, సభ్యులు ఆవునూరి కాళహస్తి, ఆవునూరి సామ్రాజ్యం, శాంతి నిలయం నిర్వాహకులు సిస్టర్ ఆల్ ఫీ, సిస్టర్ బిజిలీ, సిస్టర్స్ శ్యామల, ప్రేమ, రోజా, లియా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తుమ్మల జన్మదిన వేడుకలు



వేంసూరు సూర్య మేజర్ న్యూస్

మండల పరిధిలో మర్లపాడు సెంటర్లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఏ శాఖలో పనిచేసిన ఆ శాఖకు వన్నె తెచ్చే విధంగా అంకితభావంతో పనిచేస్తూ అభివృద్ధి పథంలో నిలిపారని కొని ఆడారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాసర చంద్రశేఖర్ రెడ్డి వెల్దీ జగన్ మోహన్ రావు పుచ్చకాయల సోమిరెడ్డి మహమ్మద్ పైజుద్దీన్ మందపాటి కేశవరెడ్డి మామిడిపల్లి వెంకటేశ్వరరావు గడిపర్తి శ్రీనివాసరావు రేగల శ్రీనివాస్ రెడ్డి రాఘవరెడ్డి గరికిపాటి శ్రీను కుక్కపల్లి శీను బొమ్మనమైన వెంకటేశ్వరరావు మల్లెల్లి నరసింహారావు మేడ వెంకటేశ్వరరావు కంకట రాములు పాల్గొన్నారు.

## ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ వ్యక్తి మృతి



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

పెనుబల్లి గ్రామంలో విషాదం నెలకొంది. కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పెనుబల్లి మండలం పెనుబల్లి గ్రామానికి చెందిన జిలుగు నాగయ్య (48) గత బుధవారం కలుపు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. స్థానికులు గమనించి పెనుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కు తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ జినుగు నాగయ్య శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. మృతుడు మోపెడ్ పై ఊరూరు తిరుగుతూ పాత ఇనుమును సేకరించి దానిని విక్రయించి జీవనం సాగిస్తుంటాడు. మృతుడికి భార్య కుమారుడు, కుమార్తె వున్నారు.

## ముచ్చర్లలో రక్తదాన శిబిరం!

### రక్తదానం చేసిన 30 మంది యువకులు

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్



రక్తదానం ప్రాణదానంతో సమానమని తిరుమల రావు స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు చల్లా తిరుమల రావు అన్నారు. చల్లా తిరుమల్ రావు జన్మదిన సందర్భంగా ముచ్చర్లలో తలసేమియా బాధిత చిన్నారుల అవసరార్థం రక్తదాన శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. వివిధ గ్రామాలకు చెందిన 30 మంది యువకులు రక్తదానం చేశారు. సేకరించిన రక్తాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకుకు తరలించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో తిరుమలరావు మాట్లాడుతూ మానవ సేవ మాధవ సేవ అన్నారు. ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత సహాయం ఇతరులకు అందించాలని కోరారు. తన జన్మదిన సందర్భంగా తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. అనంతరం కేక్ కత్తిరించి, మిఠాయిలను స్థానికులకు పంపిణీ చేశారు. అనంతరం రక్తదానం చేసిన యువకులను శాలువాలతో సత్కరించారు. వైద్యురాలు సౌజన్య, ఏఎన్ఎంలు అరుణ ,మీనా , మాజీ సర్పంచ్ చల్లా మోహన్ రావు, చల్లా సాయికుమార్, సోమబోయిన శ్రీనివాస్, వేముల వెంకటనారాయణ , దేవండ్ల రామకృష్ణ, జి. సూర్యనారాయణ, పాయల వెంకటేశ్వర్లు, ఆమదాల ప్రసాద్ , బండారి ఎల్లయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## వీఆర్ఏ ముత్తయ్య మృతి..

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)



విఆర్ఏ పోతనబోయిన.ముత్తయ్య( 56) అనరోగ్యకారణాల వల్ల గురువారం మృతి చెందాడు. మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన పోతనబోయిన. ముత్తయ్య కొన్నేళ్లుగా తహసీల్దార్ కార్యాలయంలో విఆర్ఏగ పనిచేశాడు.వ్యవస్థను రద్దుపరిచిన అనంతరం మిస్సన్ బగీరథలో విధులు నిర్వహిస్తూన్న సమయంలోనే గుండెపోటుకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.శుక్రవారం నిర్వహించిన ఆయన అంత్యక్రియలకు పలుఉరు హాజరై ముత్తయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## వైరాలో తుమ్మల నాగేశ్వరరావు జన్మదినం వేడుకలు

-ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కేక్ కట్ చేసి తుమ్మల నాగేశ్వరరావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు



వైరాసూర్యమేజర్ న్యూస్:ు

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు

ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, శ్రీరామనేని భాస్కర్, పుచ్చకాయలు వీరభద్రం, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, పాలేటీ నరసింహారావు, కన్నెగంటి నగేష్, సూర్యదేవర శ్రీధర్, కర్నాటి హనుమంతరావు, కొల్లి రమేష్, శీలం చంద్రశేఖర్ రెడ్డి, మట్టిరి కృష్ణారావు, పల్లపు కొండలు, మచ్చ రామారావు, ధర్నా రాజశేఖర్, తెళ్ళురి వీరయ్య, పఠాన్ జాన్, అది ఆనందరావు, ఖమ్మం షేక్ మీరా, వెంగల కృష్ణ, నగనబోయిన కృష్ణ, తోటకూర గోపి, షేక్ రహీమ్, మెరుగు వెంకటి, నారపోగు రవి, షేక్ అన్సర్, ఐవియస్ నాగేశ్వరరావు, మాడపాటి కిషోర్, పువ్వాళ్ళ అశోక్, కొండలు, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆధ్వర్యంలో కోటి నే హాల్ 13వ పుట్టినరోజు వేడుకలు...

## -పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి..!!

## -భవిష్యత్తులో ఉన్నతస్థాయికి ఎదగాలని ఆశీర్వదించి.. శుభాకాంక్షలు తెలిపిన నేతలు...

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**





ఉమ్మడి రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రంగా పురుడు పోసుకున్న తెలంగాణ తొలి ప్రభుత్వ తొలినాళ్లలో తెలంగాణ నీటి పారుదల శాఖ బ్రాండ్ అంబాసిడర్ గా నియమించబడి తెలంగాణ ప్రభుత్వ పరిపాలనలో ఒక వెలుగు వెలిగిన అపార మేధావి జ్ఞాపక శక్తితో రాష్ట్రస్థాయి నుండి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కోటి నేహాల్ తెలంగాణ సమాజానికి మేధావి వర్గానికి తెలిసిన విషయమే. రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ అంశాలపై పట్టు కలిగి పరిపూర్ణమైన మేధస్సు తో మేధావులను గణిత శాస్త్ర నిపుణులను ఆశ్చర్యానికి గురి చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ అవార్డులను సైతం పొందారు. కోటి నేహాల్ 13వ పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర రాజధాని హైదరాబాదులో నానక్ రామ్ గూడ లోమాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మాజీ మంత్రి ఆధ్వర్యంలో తెలంగాణ మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి కోటి నేహాల్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి భవిష్యత్తులో మరింత కష్టించి ఉన్నత శిఖరాలకు చేరుకొని అంతర్జాతీయ ఖ్యాతిని గడించాలని ఆకాంక్షించి ఆశీర్వదించారు. ఈ పుట్టినరోజు వేడుకలో కార్యాలయ ఇంచార్జ్ తులుగు అశోక్ ప్రముఖ న్యాయవాది హెచ్ ఎల్ ఏకాలనీ ప్రెసిడెంట్ కమలాకర్ ఎస్ భరత్ కుమార్ వి వీరయ్య చౌదరి కె అప్పారావు డి వెంకటేశ్వర్లు రేఖం అచ్చయ్య భాస్కర్ ఎం బాబు మహేష్ జి నరేంద్ర కుమార్ మాధవరెడ్డి కోటేశ్వరరావు తో పాటు క్యాంప్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....కాగా కోటి నేహాల్ చిరుప్రాయం నుండి అపారమేధ శక్తిని గుర్తించిన తల్లిదండ్రులు కోటి హనుమంతరావు రజిని విద్యావంతులు కావడంతో నే హాల్ అభిరుచులను గుర్తించి తమ స్వగృహంలోనే బలమైన పునాదిని ఏర్పర్చి యూకేజీ ఎల్కేజీ లాంటివి లేకుండా డైరెక్ట్ గా ఆదనంగా వయసుకు మించిన జ్ఞాపకశక్తి కి సరిపోయే క్లాసుల ను ఎంపిక చేసి సబ్జెక్టులు బోధిస్తూ పాఠశాల విద్యకు ప్రాధాన్యత ఇచ్చి స్వగ్రామం ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి గ్రామం నుండి రాష్ట్ర రాజధాని హైదరాబాద్కు చేరుకొని నేహాల్ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి పాఠశాల విద్యను సైతం ఖర్చులకు వెనకాడకుండా విద్యాబుద్ధులు నేర్పించడంతో తెలంగాణ తొలి ప్రభుత్వంలో నేహాల్ కు ఉన్న అపార విజ్ఞానం మేధస్సు సోషల్ మీడియా మీడియా ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి చేరడంతో స్పందించిన నాటి ప్రభుత్వం నీటిపారుదల శాఖ కు బ్రాండ్ అంబాసిడర్ గా నిర్మించి బాల మేధావిని సత్కరించి అభినందించి వెన్నుతట్టి ప్రోత్సహించిన నేపథ్యంలో రాష్ట్ర స్థాయిలో ఒక్కసారిగా గుర్తింపు లభించింది దీంతో తల్లిదండ్రులు నాటి ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన నేపథ్యం ఉన్నది. హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్రాంతంలోని భారతీయ విద్యా భవన్ విద్యాసంస్థలు ఏడవ తరగతి ప్రస్తుతం నేహాల్ చదువుతున్నారు. నేటి తెలంగాణ ప్రభుత్వం కూడా బాల మేధావికి గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉన్నదని ఖమ్మం జిల్లా చింతకాని మండలం పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన ప్రజలు స్థానికులు కోరుతున్నారు.

# అయ్యప్పల అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్

## – ఆర్యవైశ్య ఖమ్మం జిల్లా అధ్యక్షులు పసుమర్తి



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 15 :** పట్టణంలో మధుర రోడ్ లో గల నాగుబండి శ్రీనివాసరావు నూతన భవనంలో ఖమ్మం జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు ఆధ్వర్యంలో శుక్రవారం సుమారుగా 350 మంది అయ్యప్పల అన్నదాన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, మహా అన్నదాన కార్యక్రమాన్ని వారు ఘనంగా ప్రారంభించారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకల్లో భాగంగా అన్నదాన కార్యక్రమంలో ఉన్న అయ్యప్పల సన్నిధిలో భారీ కేక్ ను కట్ చేశారు . ఈ కార్యక్రమంలో ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, అఖిలభారత ధర్మ ప్రచార అయ్యప్పల ఖమ్మం జిల్లా అధ్యక్షులు కాటేపల్లి రజనీకాంత్ తదితర అయ్యప్ప భక్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు



**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ నవంబర్ 15 :** మండల పరిధి పుల్లయ్య బంజరు సమీపంలో గల శివాలయంలో సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతుల పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్మదిన వేడుకల్లో భాగంగా మంత్రి తుమ్మల ప్రధాన అనుచరులు చిత్తలూరు నరేష్ ఆధ్వర్యంలో శుక్రవారం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మహిళా చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి తో పాటు చిత్తలూరు నరేష్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోట్రు సత్యనారాయణ, లక్కినేని కృష్ణ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పూజలను పురస్కరించుకొని అక్కడ నుండి పట్టణంలో గల ప్రధాన సెంటర్లో అంబేద్కర్ విగ్రహం ప్రక్కన ముందుగా బాణ సంచా కాల్చి మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. తుమ్మలకు ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ,చిత్తలూరు నరేష్ అతనితో పాటు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోట్రు సత్యనారాయణ ,లక్కినేని కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకుల నడుమ భారీ కేక్ ను కట్ చేసి మిఠాయిలు స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మహిళా చైర్మన్ భాగం నీరజ ప్రభాకర చౌదరి,మంత్రి తుమ్మల ప్రధాన అనుచరులు చిత్తలూరు నరేష్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోట్రు సత్యన్నారాయణ, లక్కినేని కృష్ణ, తోటకూర శేషగిరిరావు, రాజబోయిన శ్రీనివాసరావు, కంభంపాటి పుల్లాచారి, ఆళ్లకుంట నరసింహారావు, లక్కినేని రమేష్ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఇజ్జగాని శ్రీలత, లక్కినేని కృష్ణ, తురాబ్ అలీ, యాకూబ్ అలీ, తండు రాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# త్వరలో ఇందిరమ్మ ఇల్లు

## - ఎమ్మెల్యే మట్ట, -సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.



**వేంసూరు సూర్య మేజర్ న్యూస్**

స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో వేంసూరు మండల పరిధిలోని 21 సీఎం రిలీఫ్ ఫండ్ 5,88,500 రూపాయలు విలువ గల చెక్కులను లబ్ధిదారులకు సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అందజేసినారు. వీరు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేసి అర్హులు గల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అందుతాయి అని మరెన్నో కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరే దిశగా ప్రభుత్వం ప్రణాళిక లు రూపొందిస్తుంది అని సర్వే లు పూర్తి కాగానే త్వరలో ఇందిరమ్మ ఇల్లు,2 లక్షలు రుణమాఫీ, సన్న రకం ధాన్యం కు క్వింటాకు 500 రూపాయలు బోనస్ తో రైతు సోదరులకు అందుతున్నాయి అని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని పేద ప్రజల ప్రభుత్వం అని ఆరోగ్య శ్రీ తో పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు, అత్యవసరం అయినా వైద్యం అందుతుంది అని 200 యూనిట్లు లోపు ఉచిత కరెంటు , ఉచిత బస్సు ప్రయాణం పథకం తో మహిళల్లో ఆనం దం గా వున్నారు అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి కౌన్సిలర్స్, కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, వైస్ చైర్మన్ లు, డైరెక్టర్ లు, సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

# గిరిజనుల హక్కుల రక్షణ బీర్సా ముండా స్ఫూర్తితో పోరాటాలు...తుడుందెబ్బ

## -సింగరేణిలో ఘనంగా భగవాన్ బీర్సా ముండా జయంతి ఉత్సవం..




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి నవంబర్ 15)గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు, హక్కుల రక్షణకు బ్రిటీష్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసిన స్ఫూర్తితో ఆదివాసీలు తమ హక్కుల రక్షణకు పోరాటాలు చేయాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి(తుడుందెబ్బ జిల్లా కన్వీనర్ పూనెం శివరాం అన్నారు. తుడుందెబ్బ ఆధ్వర్యంలో శుక్రవారం బీర్సా ముండా 150 జయంతిని కారేపల్లిలో నిర్వహించారు. బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా పూనెం శివరాం మాట్లాడుతూ పర్యావరణ రక్షణ, అడవులపై ఆదివాసీల హక్కుల కోసం బీర్సా ముండా బ్రిటీష్ అధికారులను ఎదిరించారన్నారు. స్థానిక గిరిజన గ్రామాలను ఏకం చేసి తన పోరాటాన్ని ఉదృతం చేశారన్నారు. ఆయన స్ఫూర్తితోనేడు అదివాసీలు తమ హక్కుల రక్షణకు పోరాటాలకు సిద్దం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తి రాంప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఈసాల రాంబాబు, కారేపల్లి అధ్యక్షులు ఈసం భాస్కర్,ప్రధాన కార్యదర్శి ఎదలపల్లి శ్రీనివాస్,మహిళ అధ్యక్షురాలు గలిగే జయమ్మ, నాయకులు ఈసాల వెంకన్న, ఈసం వెంకన్న, ఈసాల భరత్, ఉదయ్‌సాయి, కృష్ణతాంత్, గలిగె రాకేష్ పాల్గొన్నారు.

## విదేశి చదువుల అర్హత పరీక్షకు ఉచిత శిక్షణ ..



సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి(కారేపల్లి నవంబర్ 15) మండల లోని మండలంలోని మైనారిటీ విద్యార్థులు విదేశాలలో ఉన్నత విద్య నభ్యసించటానికి అవసరమైన టోఫెల్, జీఆర్ఈ, ఐఈఎల్టీఎస్ వంటి అర్హత పరీక్షలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత శిక్షణ ఇప్పింస్తుందని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్ పాష(షేర్) తెలిపారు. శుక్రవారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ విదేశాలలో ఉన్నత విద్య చదవాలనే విద్యార్థులకు నిర్వహించే అర్హత పరీక్షలకు మైనారిటీ స్టడి సర్కిల్, హైదరాబాద్ లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.మైనారిటీలైన ముస్లిం, క్రిస్టియన్, సిక్కు జైన్, బౌద్ధ, పార్సీ మతాలకు చెందిన వారు ఈ ఉచిత శిక్షణకు అర్హులన్నారు. ఆసక్తిగల మైనారిటీ విద్యార్థులు ఈనెల 30వ తేది లోపు తెలంగాణ రాష్ట్ర మైనారిటీ స్టడీ సర్కిల్, 3వ అంతస్తు, జామియా నిజామియ కంప్లెక్స్, గన్ ఫౌండ్రి అబిడ్స్, హైదరాబాద్. కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఫోన్ 9000255330, 040 - 23236112 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## నవంబర్ 21న పాసింగ్ అవుట్ పెరేడ్ వేడుక....

**-సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ నరేష్ కుమార్**

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

నవంబర్ 21న ఖమ్మం పట్టణంలోని సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ నందు పాసింగ్ అవుట్ పెరేడ్ వేడుక నిర్వహిస్తున్నామని సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 21న ఉదయం 8-30 గంటల నుంచి 11-35 గంటల వరకు పాసింగ్ అవుట్ పెరేడ్ వేడుక ఉంటుందని, ఇందులో భాగంగా 9 నెలల పాటు శిక్షణ పూర్తి చేసుకున్న 263 అభ్యర్థులు (2024 సివిల్ %α% ఎఆర్) ఉన్నారని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మల్టీజోన్ 1 ఇన్స్పెక్టర్ జనరల్ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పోలీసు అధికారులు, పాత్రికేయులు పాల్గొని విజయవంతం చేయాలని సిటీ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు

**-భక్తులతో సందడిగా శివాలయాలు...**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

కార్తీక పౌర్ణమి సందర్భంగా శివాలయాలు భక్తులతో సందడి నెలకొంది. మండల కేంద్రంలోని శ్రీ ఉత్తరేశ్వరస్వామి,శ్రీ భీమేశ్వం స్వామి దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారు జామునుంచే దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. పూజారి. కొడవటిగంటి శివయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో భక్తులు ప్రధిమలు వెలిగించి శివ నామస్మరణం చేశారు. అయ్యప్ప భక్తులు దేవాలయాలలో ఆలపించిన భక్తి గీతలు ఆకట్టుకున్నాయి.వాసవి భవన్ అయ్యప్ప సేవా సంఘం గురు స్వాములు కె.కోటేశ్వరరావు. పావులూరి వెంకటేశ్వరరావు,వేముల విజయ్,పుసుపులేటి సతీష్,కూరపాటి సతీష్, పరుచూరి బ్రహ్మం. నున్నా ఉదయ్.కొత్తా రవి. వెలగపూడి రామకృష్ణ. పసుపులేటి రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో ప్రజా సంకల్ప పాదయాత్ర

## -టి.ఆర్.ఎస్ (డి) వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):




తెలంగాణలో ప్రజాసంకల్ప పాదయాత్రను ప్రారంభిస్తున్నట్లు తెలంగాణ రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలిపారు. తెలంగాణ ప్రజల గుండెచప్పుడు వినడానికి, ప్రతి గ్రామంలో పల్లెనిద్ర చేస్తూ తెలంగాణ ప్రజల స్థితిగతులను తెలుసుకోవడానికి ఏర్పాటు చేసిన పాదయాత్ర ప్రజాసంకల్ప పాదయాత్ర చేపట్టామని తెలిపారు.తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు దాటిన మన సంపద అవినీతికి ఆహుతి అయిపోయినదని,ప్రజాధనం వ్యర్థమైపోయినదని ,ప్రజలు కష్టాల పాలయ్యారని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లేవు. పేదరికం పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.నిరుద్యోగం పెరిగి, ఆదాయ అసమానతలు ధరలు పెరిగాయన్నారు.రైతుల కష్టాలు పెరిగి, అవ్వ తాతల ఇబ్బందులు చెప్పలేమని, ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలు, పెన్షన్ సౌకర్యం, రైతు రుణమాఫీ, డబల్ బెడ్ రూమ్ ఇల్లులు, దళిత బంధు గత ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు.గత పది సంవత్సరాల కాలంలో అవినీతి రాజ్యమేలుందని, కాలేశ్వర ప్రాజెక్టులో అవినీతి జరిగిందని ,విద్యుత్ ఒప్పందంలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు.అవినీతి చేసిన అధికారులు ప్రపంచ దేశాలకు పారిపోయి గ్రీన్ కార్డులు తెచ్చుకున్నారని విమర్శించారు.తెలంగాణ అమరవీరుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, తెలంగాణ ప్రజల తలసరి ఆదాయం తగ్గిపోయి, రాష్ట్రానికి పెట్టుబడులు ,ఆదాయ వనరులు తగ్గిపోయాయన్నారు.హైదరాబాద్ రాష్ట్ర రాజధాని భారత దేశంలో ఒక అద్భుతమైన రాజధాని హైదరాబాద్ రాజధానిని తీసివేస్తే మిగిలిన జిల్లాలలో పరిస్థితి ఎడారి మయంగా గత ప్రభుత్వం మార్చినదని,పాలకులే యముడులా ఉన్న సంపదనంతా దోచుకుంటే తెలంగాణ ప్రజల పరిస్థితి ఏమిటి అని ప్రశ్నించారు.తెలంగాణ కోసం అమరులైన 1300 మంది విద్యార్థుల ఆత్మ త్యాగాలకు అర్థమేమి ఉన్నది.

తెలంగాణ మేధావుల పోరాటానికి, సకల జనుల పోరాటానికి అర్థమేమున్నదని అన్నారు.తెలంగాణలో వివిధ రంగాలలో, వివిధ డిపార్ట్మెంట్లలో జరిగిన అవినీతికి వ్యతిరేకంగా జరిగే పాదయాత్ర పేరు ప్రజాసంకల్ప పాదయాత్ర గా నామకరణం చేయడం జరిగినట్లు తెలంగాణ రక్షణ సమితి డెమోక్రటిక్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ తెలియజేశారు.

# ఘనంగా మాలల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం

**-డిసెంబర్ 1న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి**

**-ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మరియు మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం సభలో ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి , కే ఆర్ నాగరాజు పిలుపు.**








ఖమ్మం (సూర్య బ్యూరో):

నయా బజార్ కాలేజీ నుండి పాత బస్టాండ్ , జడ్పీ సెంటర్ , ఇల్లందు క్రాస్ రోడ్డు మీదుగా మమతా రోడ్డులో గల ఈ ఆర్ ఆర్ ఓయాసిస్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీగా తరలివచ్చారు . ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మరియు మాల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం సభ కు ముఖ్యఅతిథిగా చెల్లూరు ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి , వర్ధన్నపేట ఎమ్మెల్యే మరియు తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషయిన్ అఫ్ మాల టీం రాష్ట్ర అధ్యక్షులు కే ఆర్ నాగరాజు , మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య లు హాజరైనరు . ఈ సభకు అధ్యక్షులుగా పల్లా రాజశేఖర్ అడ్వకేట్ , కన్వీనర్ గుంతేటి వీరభద్రం వహించారు. దీనిలో మాల ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ డి సర్వయ్య , సమతా సైనిక్ దళ్ దేశ ఉపాధ్యక్షులు దిగంబర్ కాంబ్లే , టీం రాష్ట్ర కార్యదర్శి మేకల రవీందర్ , డాక్టర్ గోపీనాథ్ , భీమ్ ఫౌండేషన్ అధ్యక్షులు మందాల భాస్కర్ , ప్రముఖ గాయకులు రెంజర్ల రాజేష్ , పిల్లి బాలరాజు, తలమల హుస్సేన్ , ఉద్యోగుల సంఘం నాయకులు , జంగం లక్ష్మణరావు , ముత్తమాల ప్రసాదు కార్యక్రమ నిర్వాహకులుగా వ్యవహరించినారు . స్వర్ణకుమారి , విజయలక్ష్మి , డాక్టర్ బాబు రత్నాకర్ తదితరులు హాజరయ్యి ప్రసంగించినారు . ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూల నుండి పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు నాయకులు హాజరైనారు . వీరితో పాటు వివిధ ప్రాంతాల నుండి మాల మహానాడు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరైనారు . మాలల ఆత్మగౌరవం కోసం ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మాల అస్తిత్వానికి దెబ్బగా ఉండే కార్యక్రమాల పట్ల అప్రమత్తంగా ఉండి చైతన్యవంతమై , శక్తిని నిరూపించుకొని , మనకు రావాల్సిన హక్కులు సాధన కొరకు పోరాడాలని వక్తలు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమం ఎవరికీ వ్యతిరేకం కాదని కేవలం మాలలు ఆత్మగౌరవం కోసమే ఉద్యమించాలని పలువురు తెలియజేశారు . దీనిలో జగన్ సాయిబాబ , సురేష్ , రత్తయ్య , శంకర్ , కృష్ణ శ్రీనివాస్ మొదలకు వారు హాజరైనారు

## పదవ తరగతి మెమో పోయిందని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన వరిగడ్డి వర్ష

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

మండల పరిధిలోని మేడిద పల్లి గ్రామానికి చెందిన వరిగడ్డి వర్ష ఈనెల 11వ తేదీన మేడిద పల్లి నుండి తిరుమలాయపాలెం మీసేవ కేంద్రానికి మోటార్ సైకిల్ పై వస్తుండగా పదవ తరగతి ఉత్తీర్ణత పొందిన మేము సర్టిఫికెట్ పోయినదని ఎవరికైనా దొరికితే సర్టిఫికెట్ అందజేయాలని బాధితురాలు శుక్రవారం తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# పిండిప్రోలు వీర కాశీపట్నం శివాలయంలో ఘనంగా కార్తీక పౌర్ణమి మహోత్సవాలు

## -తండోపతండాలుగా కదిలి వచ్చిన భక్తజనం
## -పులకించిన వీర కాశీపట్నం శివాలయం





**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామ సమీపంలో వీర కాశీపట్నం లో వెలచి ఉన్న అన్నపూర్ణ సమేత ద్వాదశ జ్యోతిర్లింగ కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం తెల్లవారుజామున మూడున్నర గంటల నుండి విశేష అభిషేకాలు రుద్రహోమం రుద్రాభి షేకం వంటి పలు కార్యక్రమాలను కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహించడం జరిగింది తెల్లవారుజామునే పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం జరిగింది మడికంటి వీరభద్రం స్వామి వారి పర్యవేక్షణలో ఉదయం 3 గంటలకు స్వామి వారి ప్రత్యేక పూజలు మూడున్నర గంటలకు రుద్రహోమం నాలుగు గంటలకు రుద్రాభిషేకం వంటి పూజలు నిర్వహించి స్వామివారికి ధూప దీప నైవేద్యాలు సమర్పించి భక్తుల దర్శనార్థమై గుడిని శోభాయమానంగా స్వామివారి దర్శించుకొని భక్తులు స్వామి వారి కృపకు పాత్రులవుతున్నారు కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా భక్తులు దేవాలయ దర్శనం చేసుకొని దేవాలయంలో కార్తీక దీపాలు వెలిగించి కార్తీకమాసంలో మహిళలు ప్రత్యేకంగా నిర్వహించే దీపారాధన మహోత్సవ కార్యక్రమాన్ని తెల్లవారుజామునే నిర్వహించడం జరిగింది కథ కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించి ప్రతిరోజు విశేషమైన పూజలతో భక్తులకు ఎంతో నమ్మకమైన బసవేశ్వర స్వామిగా నిత్య పూజలు అందుకుంటున్న శ్రీ శ్రీ అన్నపూర్ణ సమేత ద్వాదశ జ్యోతిర్లింగ బసవేశ్వర స్వామి వారి దేవాలయంగా తిరుమలాయపాలెం మండలంలో ప్రత్యేకతలు ఏర్పరచుకున్న ఈ దేవాలయం వ్యవస్థాపకులు కాశీపట్నం పీఠాధిపతి దేవాలయం ధర్మకర్తలు చైర్మన్ మడికంటి వీరభద్ర స్వామి సుగుణమ్మ గురుమాత దంపతులు వీరి కుమారుడు మడికంటి శంకర్ స్వామి నాగమణి ధర్మపత్ని తో ప్రతిష్టాత్మకంగా గుడిని వారే స్వయంగా నిర్మించి వారే ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ గుడిని దినదిన అభివృద్ధి చేస్తూ ఉన్నారు. ప్రతి సంవత్సరం ఇక్కడ పండుగ పర్వదినాలలో ఎన్నో విశేషమైన పూజలు మాస పూజలు ఏకాదశి పూజలు రుద్ర హోమాలు ప్రతిరోజూ అభిషేకాలు కార్తీకమాసంలో ఇంకో ప్రత్యేక అభిషేకాలు రుద్రహోమాలు లాంటివి చేయడం జరుగుతుంది. ఈరోజు ఉదయం తెల్లవారుజాము నుంచి భక్తులు పెద్ద సంఖ్యల పాల్గొని స్వామి వారిని దర్శించుకునేటందుకు తండోపతండాలుగా తరలివస్తున్నారు ఈ కార్యక్రమంలో వీర కాశీపట్నం శివాలయం వ్యవస్థాపకులు కాశీపట్నం పీఠాధిపతి దేవాలయ ధర్మకర్తలు చైర్మన్ మడి కంటి వీరభద్ర స్వామి సుగుణమ్మ గురుమాత మడికంటి శంకర్ గురుస్వామి నాగమణి ధర్మపత్ని చామకూరి శ్రీకాంత్ ధర్మపత్ని అనూష మడికంటి భూషయ్య తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు గంగుల లింగయ్య చందావత్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కు కృషి

## గిరిజన గౌరవ దినోత్సవ సమరోహంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

గిరిజన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. గిరిజన నేత బిర్సా ముండా జయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గిరిజన గౌరవ దినోత్సవ సమరోహం ను శుక్రవారం మండల పరిధిలోని టేకుల తండా గ్రామంలో కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఆ గ్రామ స్పెషలాఫీసర్ శంకర్ నాయక్ అధ్యక్షత వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో ఆరోగ్యం విద్య మౌలిక వసతులు ఈ నిధులతో సమకూర్చుకోవాలని కోరారు. గ్రామంలోని మహిళలు, విద్యావేత్తలు, యువకులు అందరూ కలిసి సమిష్టిగా గ్రామ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకోవాలని కోరారు. ఐదు సంవత్సరాలు గ్రామ అభివృద్ధికి నిధులు వస్తాయని వాటిని వినియోగించుకొని రాజకీయాలకు అతీతంగా గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచుకొనిమిగతా గ్రామాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.రాజకీయాలు ఎన్నికల వరకే పరిమితం కావాలని అభివృద్ధి విషయంలో అందరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ



కార్యక్రమంలో డి టి డబ్ల్యూ ఓ జహీరుద్దీన్ ట్రైబల్ వెల్ఫేర్ డిడి విజయలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి సొసైటీ ఉపాధ్యక్షులు రాంబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, ఎంపీడీవో రవీందర్, తహసిల్దార్ సుధాకర్, ఎంఈఓ వెంకట్, ఎస్సై సాయికుమార్, ఏవో తారా దేవి, డాక్టర్ చందన, మండల పంచాయతీ అధికారి ప్రభాకర్ రెడ్డి, ఏపీఎం సురేంద్రబాబు, ఏపీవో శ్రీరాణి పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెప్పోత్సవంలో పాల్గొన్న దయాకర్ రెడ్డి





**సూర్య మేజర్ న్యూస్**

కూసుమంచి మండలం జీళ్ళచెర్వులో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని శుక్రవారం నిర్వహించిన తెప్పోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి

# వైభవంగా కార్తీక దీపోత్సవం





కామేపల్లిసూర్య మేజర్ న్యూస్

శివాలయం రామకృష్ణాపురం హనుమాన్ దేవాలయం లో సహస్ర దీపాలంకరణ. కార్తీక పౌర్ణమి సందర్భంగా మండలంలోని వివిధ దేవాలయాల్లో దీపోత్సవాలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు శుక్రవారం నాడు తెల్లవారుజాము నుండి స్థానిక బాలత్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయంలో వివిధ గ్రామాల నుండి భక్తులు చేరుకొని దీపాలు వెలిగించారు అదేవిధంగా సాయంత్రం రామకృష్ణాపురం సువర్చల సహిత అభయాంజనేయ స్వామి దేవాలయంలో వివిధ రూపాల్లో అలంకరించి సహస్ర ప్రమిదల ఏర్పాటు చేసి దీపాలు వెలిగించారు అదేవిధంగా ఊట్కూరు రామలింగేశ్వర స్వామి దేవాలయం పండితాపురం శివాలయంతో పాటు వివిధ గ్రామాల్లోని దేవాలయాల్లో భక్తిశ్రద్ధలతో దీపాలు వెలిగించారు ఒకవైపు భగవన్నామ స్మరణ చేస్తూ కార్యక్రమాలు నిర్వహించారు ఓంకార నామంతో ఆలయాలు మారుమోగాయి ఈ కార్యక్రమంలో అవధూతేంద్ర భక్తమండలి అధ్యక్షులు గొట్టిపర్తి శివాజీ ప్రముఖ హనుమాన్ ఉపాసకుడు కేతగాని వెంకటేశ్వర్లు హనుమంతరావు సైదులు బైరవ శ్రీనివాస చారి సందీప్ నరసింహారావు నాగేష్ మేకల నాగేశ్వరరావు రఘు కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఆంజనేయ స్వామి దేవాలయంలో మహిళలు ప్రత్యేక పూజలు

## -పూలతో ఓంకారం స్వస్తిక్ లింగాకారం,త్రిశూలం మహిళలు ఏర్పాటు







**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

కార్తీక పౌర్ణమి పర్వదినం శుక్రవారం శ్రీ కోనేరు ఆంజనేయ స్వామి దేవాలయంలో మండల, నేలకొండపల్లి ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు మహిళలు పాల్గొని సుమారు 200 మంది దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు.మహిళలు స్వామివారి ఆలయంలో దీపాలతో,పూలతో ఓంకారం స్వస్తిక్ లింగాకారం,త్రిశూలం చేతితో అమర్చి దీపోత్సవ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమం అనంతరం సంకల్పం మధుసూదనాచార్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మండల అధ్యక్షులు దోసపాటి చంద్రశేఖర్,పట్టణ అధ్యక్షులు రేగూరి హనుమంతరావు,ఎర్ర నాగేశ్వరరావు,మాటూరి సుబ్రహ్మణ్యం,తెల్లాకుల అశోక్,కొత్త రమేష్, కందిమల్ల హరి,అప్పన ధనుంజయ,రేగూరి వాసవి, దోసపాటి కల్పన,ఎర్ర సరస్వతి,కొత్త కరుణ,భవాని,పరిమళ తదితరులు పాల్గొన్నారు.